జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 07 విశాఖపట్నం మంగళవారం 21 సెప్టెంబరు 2021 8 పేజీలు వెల : 5.00

### ఈ ఫలితాలు నా బాధ్యతను...

# మరింత పెంచాయి

తాడేపల్లి: ప్రజలందరి చల్లని దీవెనలతో పరిషత్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పరిషత్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించిన సందర్భంగా సీఎం వైఎస్ జగన్ సోమవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ.. ఈ ఫలితాలు ప్రతి కుటుంబం, ప్రతి మనిషి పట్ల తన బాధ్యతను మరింత పెంచాయని తెలిపారు. పరిషత్ ఎన్నికల విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అక్షరాల 13,081 పంచాయతీలకు గాను 10,536 పంచాయతీల్లో(81 శాతం) వైఎస్సార్‌సీపీ మద్దతుదారులను ప్రజలు ఎన్నుకున్నారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ ఏకంగా 75కు 74 చోట్ల (99 శాతం) వైఎస్సార్ అభ్యర్థులే గెలిచారని తెలిపారు. 86 శాతం ఎంపీటీలు, 98 శాతం జడ్పీటీసీ స్థానాల్లో గెలిపించారని సీఎం జగన్ తెలిపారు. ప్రతి ఎన్నికల్లో సడలని ఆప్యాయతను ప్రజలు అందిస్తున్నారని చెప్పారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని తెలిపారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని కొన్ని శక్తులు ప్రయత్నించాయన్నారు. అన్యాయపు మీడియా సంస్థలు అబద్ధాన్ని నిజం చేయాలని చూశారని అన్నారు. ప్రతిపక్షం ఓటమిని కూడా అంగీకరించలేని పరిస్థితుల్లో ఉందని తెలిపారు. ప్రజలకు మంచి జరగకుండా ప్రతిపక్షం అడ్డుకుంటోందన్నారు. కోవిడ్ పేరుతో గతంలో కౌంటింగ్ కూడా వాయిదా వేయించారని మండిపడ్డారు. ప్రభుత్వానికి తోడుగా ఉన్న ప్రజలకు రుణపడి ఉంటానని సీఎం వైఎస్ జగన్ తెలిపారు.

## గృహ నిర్మాణశాఖపై సీఎం జగన్ సమీక్ష
## వన్‌టైం సెటిల్‌మెంట్ పథకం అమలుకు ఆదేశం



**వన్‌టైం సెటిల్‌మెంట్ పథకం అమలుకు ఆదేశం**

గృహ నిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. వన్‌టైం సెటిల్‌మెంట్ స్కీంపై ముఖ్యమంత్రికి అధికారులు వివరాలు అందించారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ నుంచి రుణాలు తీసుకున్న వారికి వన్‌టైం సెటిల్‌మెంట్ పథకం వర్తిస్తుంది. జగనన్న శాశ్వత గృహ హక్కు పథకంగా పేరు ఖరారు చేసిన అధికారులు.. పథకం అమలు కోసం రూపొందించిన విధి విధానాలపై సమావేశంలో చర్చించారు. ప్రతిపాదనలను సీఎంకు అధికారులు వివరించారు. సెప్టెంబరు 25 నుంచి డేటాను ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ అప్‌లోడ్ చేయనుంది. వివిధ సచివాలయాలకు ఈ డేటాను పంపనున్నారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టనున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోనే వన్‌టైం సెటిల్‌మెంట్ పథకం సొమ్మును చెల్లించేలా (మిగతా 2లో..)

## సీఎంగా చరణ్‌జిత్ సింగ్ చన్నీ ప్రమాణ స్వీకారం
### రాహుల్ గాంధీ, సిద్ధూలు హాజరు, అమరీందర్ సింగ్ గైర్హాజరు

చండీఘడ్, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: పంజాబ్ రాష్ట్ర 16వ ముఖ్యమంత్రిగా చరణ్‌జిత్ సింగ్ చన్నీ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. పంజాబ్ రాష్ట్ర గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ చన్నీతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ప్రమాణస్వీకారోత్సవానికి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, పంజాబ్ కాంగ్రెస్ అధినేత సిద్ధూలు హాజరు కాగా మాజీ సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్ గైర్హాజరు అయ్యారు. కాంగ్రెస్ నేతలు సుఖ్ జిందర్ సింగ్ రంధ్వా, ఓపీ సోనీలు పంజాబ్ డిప్యూటీ సీఎంలుగా ప్రమాణం చేశారు. మొట్టమొదటి దళిత సీఎంగా చన్నీ నిలిచారు. డిప్యూటీ సీఎంలలో ఒకరు జాట్ సిక్కు మతానికి చెందిన వ్యక్తి ఒకరు, మరొకరు హిందూ వ్యక్తి ఉన్నారు. చరణ్‌జిత్ సింగ్ చన్నీ ప్రమాణస్వీకారానికి ముందు రూప్ నగర్ గురుద్వారాను సందర్శించి ప్రార్థనలు చేశారు.



## టీడీపీకి ప్రజల్లో మనుగడ లేదు: మంత్రి బొత్స



అమరావతి, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: టీడీపీకి ప్రజల్లో మనుగడ లేదని మంత్రి మంత్రి బొత్స సత్యనారాయణ ఎద్దేవాచేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ విలువలు కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఎన్నికలు బహిష్కరణ అంటే నామినేషన్లకు ముందే తెలియజేయాలన్నారు. ఎన్నికల తీర్పు స్ఫూర్తితో ప్రజల సేవకు సీఎం జగన్ పునరంకితమవుతారని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను జగన్ అమలు చేస్తారని ప్రకటించారు. టీడీపీ నేత అచ్చెన్నాయుడు తన పదవికి రాజీనామా చేస్తే.. తానూ చేస్తానని ప్రకటించారు. టీడీపీ నేతలు ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారని బొత్స సత్యనారాయణ దుయ్యబట్టారు.



## ఎన్నికల ఫలితాలపై రెండు మూడు రోజుల్లో స్పందిస్తా: పవన్

అమరావతి,సెప్టెంబరు 20, ప్రజా పాలన ప్రతినిధి: పరిషత్ ఎన్నికల్లో జనసేన విజేతలకు జనసేన అధి నేత పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులందరూ బలమైన పోరాటం చేశారని సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించిన ఫలితాల మేరకు 177 ఎంపీటీసీ, 2 జెడ్పీటీసీ స్థానాలను జనసేన అభ్యర్థులు గెలిచారని పేర్కొన్నారు.



## రష్యా యూనివర్సిటీలో కాల్పులు... 8 మంది మృతి

మాస్కో, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: రష్యా పెర్మ్ క్రాయ్ ప్రాంతంలోని పెర్మ్ స్టేట్ యూనివర్సిటీలో గుర్తు తెలియని వ్యక్తి జరిపిన కాల్పుల్లో 8 మంది చనిపోయారు. పలువురు గాయపడ్డారు. యూనివర్సిటీ భవనంలోకి చొరబడిన సాయుధుడు విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాల్పులకు భయపడిన కొందరు విద్యార్థులు యూనివర్సిటీ ఆడిటోరియంలో దాక్కున్నారు. మరికొందరు కిటికీల ద్వారా తప్పించుకునేందుకు యత్నిస్తూ భవనంపై నుంచి దూకేశారు. ఘటనాస్థలానికి పోలీసులు చేరుకున్నారు.

## ప్రభుత్వ ఆస్తులను కేంద్రం అమ్మేస్తోంది: రామకృష్ణ



విజయవాడ,సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వ ఆస్తులను కేంద్రం అమ్మేస్తోందని సీపీఐ రామకృష్ణ ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలు అంబానీ, అదానీలకు ప్రజల సొమ్మును దోచి పెడుతున్నారని దుయ్యబట్టారు. ఈ నెల 27న భారత్ బంద్‌కు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. వైసీపీ కూడా ఈ బంద్‌లో పాల్గొని చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే జగన్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని రామకృష్ణ హెచ్చరించారు.

## ఆన్‌లైన్ టికెట్ విధానం
## మేమే అడిగాం: నిర్మాత కళ్యాణ్



విజయవాడ, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ ప్రభుత్వంతో జరిగిన చర్చలు చాలా ఆనందకరమని టాలీవుడ్ నిర్మాత సి.కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యలన్నింటిని ఓపిగ్గా విని పరిష్కారం చూపుతామని మంత్రి పేర్ని నాని వెల్లడించినట్లు పేర్కొన్నారు. సినిమా ఇండస్ట్రీకి పెద్ద సహకారం ఇచ్చారని, ఇది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన భరోసా అని తెలిపారు. దివంగత వైఎస్సార్ సినీ ఇండస్ట్రీకి ఎంతో చేశారని నేడు సీఎం జగన్ కూడా అలాగే చేస్తున్నారని ప్రశంసించారు. కాగా ఆన్‌లైన్ టికెట్ విధానంపై విజయవాడలో మంత్రి పేర్ని నాని సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సమావేశానికి సినీ నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, థియేటర్ల యజమానులతోపాటు దిల్ రాజు, డీఎన్‌వీ ప్రసాద్, ఆది శేషగిరి రావు, డీవీవీ దానయ్య హాజరయ్యారు. భేటీలో ప్రధానంగా ఆన్‌లైన్ టికెట్ వ్యవస్థ, కరోనా వలన సిని పరిశ్రమ ఎదుర్కొన్న ఇబ్బందులను గురించి చర్చించారు. (మిగతా 2లో..)

# 11 మందికి ఎదురీతేనా..?



విజయవాడ, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తవుతోంది. మరో మూడు నెలల తర్వాత అంటే దసరాకు కాస్త అటూ ఇటూగా జగన్ తన కేబినెట్లో భారీ ప్రక్షాళనకు రెడీ అవుతున్నారు. జగన్ కేబినెట్ లో మొత్తం 25 మంది మంత్రులు ఉన్నారు. ఈ మంత్రుల పనితీరుపై జగన్ ఇప్పటికే మూడు నాలుగు నివేదికలు కూడా తెప్పించుకున్నట్టు తెలుస్తోంది. వీరిలో ఎవరు ఉంటారో ? ఎవరు అవుట్ అవుతారో కాని.. వైసీపీ వర్గాల్లోనూ, విరీడియాలోనూ జరుగుతోన్న ప్రచారం ప్రకారం 11 మంది మంత్రులను ఖచ్చితంగా తప్పిస్తారని అంటున్నారు. ఈ లిస్టులో వెల్లంపల్లి శ్రీనివాసరావు, సుచరిత, తానేటి వనిత, పుష్పశ్రీ, రంగనాధరాజు, జయరాం, శంకరనారాయణ, అనిల్ కుమార్ యాదవ్, నారాయణ స్వామి, విశ్వరూప్, అవంతి శ్రీనివాస్ ఉన్నారు. ఈ మంత్రులను తప్పించే క్రమంలో కొందరు విషయంలో పనితీరును ప్రాతిపదికగా తీసుకుంటే.. మరి కొందరి విషయంలో సామాజిక సమీకరణలను కూడా బేస్ చేసుకోనున్నారట. పైన చెప్పుకున్న మంత్రుల్లో చాలా మంది మంత్రుల పనితీరు మరీ అధ్వానంగా ఉందని నివేదికలు జగన్ వద్దకు చేరినట్టు తెలుస్తోంది. వెల్లంపల్లి బదులు అన్నా రాంబాబు లేదా కోలగట్లకు ఛాన్స్ ఉండొచ్చు..! జయరామ్, శంకర్ నారాయణ ప్లేసులో బీసీ మంత్రులే వస్తారా ? లేదా ఆ జిల్లాల్లో రెడ్డి మంత్రులు ఉంటారా అన్నది చూడాలి. అనిల్ బదులు పార్థసారథి పేరుతో పాటు కారుమూరి నాగేశ్వరరావు పేరు కూడా ల్కెన్ లో ఉంది. రంగనాథ రాజు బదులు ప్రసాదరాజుకు ఛాన్స్ ఖాయం. ఇక నలుగురు కాపు మంత్రుల్లో ఖచ్చితంగా ఇద్దరు అవుట్ కానున్నారు. మూడో కాపు మంత్రి కూడా బయటకు వెళ్లినా ఆశ్చర్యం లేదంటున్నారు. పుష్ప శ్రీ బదులు రాజన్నదొర లేదా బాలరాజుకు ఛాన్స్ ఖాయం. ఏదేమైనా (మిగతా 2లో..)

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

### ఈ ఫలితాలు నా బాధ్యతను...

# మరింత పెంచాయి

(మొదటి పేజీ తరువాయి)

వెసులుబాటు కల్పించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఒన్‌టైం సెటిల్‌మెంట్‌కు అర్హులైన వారి జాబితాలు ఖరారైన తర్వాత నిర్దేశిత రుసుము చెల్లింపుతో వారికి ఇంటిపైన, స్థలాలపైన పూర్తి హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్లు చేయనున్నారు. వన్‌టైం సెటిల్‌మెంట్ స్కీంకు మంచి స్పందన వస్తోందని సీఎంకు అధికారులు తెలిపారు. ఓటీఎస్ పథకం అమలుకు గ్రామ, వార్డు సచివాలయాలు పాయింట్‌గా ఉండాలని సీఎం వైఎస్ జగన్ అన్నారు.

పేదలందరికీ ఇళ్ల నిర్మాణ ప్రగతిపై సీఎం సమీక్ష

ఇప్పటివరకూ గ్రౌండ్ అయిన ఇళ్లు 10.31 లక్షలు

ఇళ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశం

ఈమేరకు కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలన్న సీఎం

లబ్ధిదారులు ఎంచుకున్న ఆప్షన్ 3 కింద ప్రభుత్వమే కట్టించనున్న ఇళ్ల నిర్మాణ పనులు అక్టోబరు 25 నుంచి ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం ఆదేశం

ఈ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులు, మేస్త్రీలతో కలిపి 18వేలకుపైగా గ్రూపులను ఏర్పాటు చేసినట్టు అధికారులు వెల్లడి

ఖర్చులు తగ్గించుకునే విధానాల్లో భాగంగా ఇళ్లనిర్మాణం జరుగుతున్న లే అవుట్ల వద్దే ఇటుక తయారీ యూనిట్లను ప్రోత్సహిస్తున్నామన్న అధికారులు

దీనివల్ల రవాణా ఖర్చులు కలిసి వస్తున్నాయన్న అధికారులు

మిగిలిన నిర్మాణ సామగ్రి ధరలను, ఖర్చులను అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం

జగనన్న కాలనీల్లో మౌలికసదుపాయాల కల్పనపైనా సీఎం సమీక్ష

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనపై డీపీఆర్‌లు సిద్ధంచేశామన్న అధికారులు

కాలనీ ఒక యూనిట్‌గా పనులు అప్పగించాలన్న సీఎం

టిడ్కో ఇళ్లపైనా సమీక్ష నిర్వహించిన సీఎం

ఈ సమీక్షా సమావేశానికి ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) ధర్మాన కృష్ణదాస్, గృహనిర్మాణశాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నీరబ్ కుమార్ ప్రసాద్, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, రెవెన్యూశాఖ (భూములు) ముఖ్య కార్యదర్శి వి ఉషారాణి, ఆర్థికశాఖ కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, ఏపీ టిడ్కో ఎండీ శ్రీధర్, గృహనిర్మాణశాఖ స్పెషల్ సెక్రటరీ రాహుల్ పాండే, ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఎండీ ఎన్ భరత్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## సీఎం జగన్మోహనరెడ్డి పాలనపై అసత్య ప్రచారాలు మానుకోండి:కొడాలి నాని

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 20: సీఎం జగన్మోహనరెడ్డి పాలనపై నిత్యం చేస్తున్న అసత్య ప్రచారాలను ఇకనైనా మానుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) సూచించారు. ఆదివారం రాత్రి గుడ్లవల్లేరులో మంత్రి కొడాలి నాని, జడ్పీటీసీగా ఎన్నికైన ఉప్పాల హారిక, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉప్పాల రాంప్రసాద్, పార్టీ యువజన కార్యదర్శి ఉప్పాల రాములను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని విలేఖర్లతో మాట్లాడుతూ గత ఏడాది పరిషత్ ఎన్నికల ప్రక్రియను నిలిపివేశారని, ఆ సమయంలో కేవలం మూడు కరోనా కేసులు మాత్రమే నమోదయ్యాయని చెప్పారు. మూడు రోజుల్లో ఎన్నికలు ముగియనుండగా చంద్రబాబు, ఆయన కుమారుడు పప్పునాయుడు, అప్పటి ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ పరిషత్ ఎన్నికల ఫలితాలను ముందే ఊహించారన్నారు. రాష్ట్ర ప్రజానీకం సీఎం జగన్మోహనరెడ్డితో ఉన్నారని, ఎన్నికలు జరిపితే ఫలితాలు ఈ విధంగానే ఉంటాయని భావించారన్నారు. ఆలస్యమైనా ప్రజలు స్పష్టమైన తీర్పును ఇచ్చారని చెప్పారు. ఎన్నికల ఫలితాలతో రాష్ట్ర ప్రజలు, వైసీపీ శ్రేణులు ఎంతో ఆనందంగా ఉన్నారని తెలిపారు. ప్రజాతీర్పును టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలతో పాటు చంద్రబాబుకు తోక పార్టీలుగా ఉన్న సీపీఐ, సీపీఎం పార్టీలు గౌరవించాల్సి ఉందన్నారు. నిత్యం సీఎం జగన్మోహనరెడ్డిని దుర్భాషలాడడం, పాలనపై అసత్య ప్రచారాలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండాలని రాష్ట్ర ప్రజలంతా నిద్రాహారాలు మాని



ఎదురు చూస్తున్నారనే పిచ్చి భ్రమల నుండి ఇకనైనా బయటకు రావాలన్నారు. చంద్రబాబుకు 75 ఏళ్ళ వయస్సు దాటుతోందని, ఆయన వయస్సుకు తగినట్టుగా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే బాగుంటుందన్నారు. అలా కాకుండా కోర్టులకు పోయి ఎన్నికలను ఆపాలని ప్రయత్నించడం మానుకోవాలన్నారు. అయ్యన్నపాత్రుడు లాంటి పనికిమాలిన వ్యక్తులతో సీఎం జగన్మోహనరెడ్డిని బూతులు తిట్టించాలని పిచ్చి ప్రయత్నాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎం జగన్మోహనరెడ్డి దెబ్బకు చంద్రబాబు శాసనమండలి గ్యాలరీ ఎక్కాడని గుర్తుచేశారు. పరిషత్ ఎన్నికల విషయానికి వస్తే రాష్ట్రంలో 98 శాతం జడ్పీటీసీ, 86 శాతం ఎంపీటీసీ స్థానాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెల్చుకుందన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఉన్న నాలుగు జడ్పీటీసీ స్థానాలతో పాటు 99 శాతం ఎంపీటీసీ స్థానాల్లో వైసీపీ విజయం సాధించిందన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు, లోకేష్ లు కూడా గల్లంతయ్యే పరిస్థితి ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో అసెంబ్లీలో ఏం జరుగుతుందో చూడడానికి చంద్రబాబు అసెంబ్లీ గ్యాలరీ ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. చంద్రబాబు, లోకేష్ ను నమ్మి టీడీపీని నడిపితే సర్వనాశనం కావడం తథ్యమన్నారు. ముందుగా టీడీపీ శ్రేణులు తుప్పు, పప్పులను వదిలించుకోవాలని సూచించారు. ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచి పార్టీని లాక్కున్న దొంగ చంద్రబాబు అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి ఇంతటి గతిని పట్టించిన చంద్రబాబుకు బడిత పూజ చేసిన తర్వాతే టీడీపీ ఎంతో కొంత బతికి బట్టకడుతుందని మంత్రి కొడాలి నాని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు శాయన రవికుమార్, నాయకులు పాలేటి చంటి, పాలడుగు రాంప్రసాద్, ఉప్పాల నెహ్రూ, ఉప్పాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మరో కొద్ది నెలల్లో ఆర్టీసీలో కారుణ్య నియామకాలు: మంత్రి పేర్ని నాని

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఆర్టీసీలో పనిచేస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని, వారి పట్ల పూర్తి సానుభూతితో ప్రభుత్వం సైతం ఉందనీ, ఆర్టీసీలో ఆర్థిక ఒడిదుడికలు సర్దుబాటు కాగానే మరో కొద్ది నెలల్లో కారుణ్య నియామకాలను తప్పక చేపడతామని రాష్ట్ర రవాణా, సమాచార. పౌర సంబంధాల శాఖల మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ప్రకటించారు. సోమవారం ఉదయం తన కార్యాలయం వద్దకు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను ఆయన ముఖాముఖిగా మాట్లాడారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గూర్చి అడిగి తెలుసుకొని ఎన్నో సమస్యలకు మంత్రి పేర్ని నాని అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. తొలుత విజయవాడ, పామర్రు, మచిలీపట్నం తదితర ప్రాంతాలకు చెందిన పలువురు ఆర్టీసీ కారుణ్య నియామక అభ్యర్థులు మంత్రిని కలిసి తమ కష్టాలను ఏకరువు పెట్టారు. తమ తండ్రులు, భర్తలు ఆర్టీసీలో పనిచేస్తూ విధి నిర్వహణలో అకాల మత్యువు పాలయ్యారని, గత కొంత కాలంగా కారుణ్య నియామకాలు లేకపోవటంతో తాము ఎంతో ఇబ్బందులకు గురవుతున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా కొన్నేళ్లుగా ఈ నియామకాల కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. కృష్ణాజిల్లాలో 78 మంది, రాష్ట్రంలో 910 మంది కారుణ్య నియామకాల కోసం ఎదురు చూస్తున్నారని మంత్రికి తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ త్వరలోనే వీటి భర్తీ ఉంటుందని వారికి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2016 నుంచి 2020 వరకు కారుణ్య నియామకాలు భర్తీ చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కరోనా వైరస్ నేపథ్యంలో ఆర్టీసీ ఇబ్బందుల్లో ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సులు తిప్పే పరిస్థితి లేదని వివరించారు. అయినా ఉద్యోగుల కుటుంబాల పట్ల సానుభూతితో జగనన్న ప్రభుత్వం త్వరలో కారుణ్య నియామకాలు చేపడతుందన్నారు. సర్వీస్ రూల్స్ పై తుది నిర్ణయానికి పలువురు ఐఏఎస్ అధికారులు ఏకాభిప్రాయానికి గత వారమే వచ్చారన్నారు. ఆర్టీసీ ఎండి, ప్రిన్సిపల్ సెక్రటరీతో తనకు తదుపరి సమావేశం ఉందన్నారు. అనంతరం ఆర్టీసీ త్వరలోనే కారుణ్య నియామకాలను చేపడతామని మంత్రి ఇచ్చిన హామీపై వారు సంతోషం వ్యక్తం చేశారు.

స్థానిక నిజాంపేటకు చెందిన మహంకాళి వీర మల్లమ్మ మంత్రిని కలిసి తన కష్టాన్ని చెప్పుకొంది. తాను చీటీపాటల నిర్వహకురాలినని 20 మందితో లక్ష రూపాయల చీటీ నడుపుతూ ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టకుండా ఆయా చీటీపాటలను గత కొన్ని ఏళ్లుగా సమర్ధవంతంగా నిర్వహిస్తున్నానని, అయితే ఇటీవల కుంచం ఏసు అనే వ్యక్తి 2019 లో ఆరు చీటీలు కట్టకుండా ఆపేదని, అలాగే 2021 లో మరో మూడు చీటీలతో కలిపి మొత్తం 9 కట్టకుండా ఆపేదని తెలిపింది. అదేమని తాను ప్రశ్నిస్తే, ఇక కట్టను



పొమ్మని నీకు నాకు ఎటువంటి బాకీ లేదని 40 వేల రూపాయలు ఎగవేసే దురుద్దేశంతో మాట్లాడుతున్నాడని , తమ పెద్దలు ఆ వ్యక్తిని పిలిస్తే, తాను 10 వేల రూపాయలకు మించి చెల్లించనని దబాయిస్తున్నాడని మీరే నాకు న్యాయం చేయాలని వీర మల్లమ్మ మంత్రి పేర్ని నానిను అభ్యర్థించింది. స్థానిక చిన కరగ్రహారం పల్లెపాలెంలో మోకా బాలచంద్రరావు పంచాయితీలో తీర్మానం లేకుండా అనధికర తాగునీళ్ల కుళాయి ఏర్పాటుచేసుకుని తన దొడ్లోకి పైప్ లైన్ పశువుల కొట్టేం వరకు పొదిగించుకుని తాగునీటిని వృధా చేస్తున్నాడని , ఇటీవల సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ కు సైతం దొరికిపోయాడని కొందరు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక విశ్వబ్రాహ్మణ కాలనీలో అద్దెకుండే మిరియాల కళ్యాణి అనే ఒక మహిళ మంత్రిని కలిసి తన కష్టాన్ని చెప్పింది. తాను ఒక బిర్యాని పాయింట్ సెంటర్లో పని చేసే కార్మికురాలినని కరోనా వ్యాప్తి నేపథ్యంలో చేస్తున్న పని కాస్త పోయిందని, తాను అద్దెకి నివసించే ఇంటి యజమాని అద్దె బకాయి చెల్లించామని తీవ్ర వత్తిడి తీస్తున్నాడని ఇంతటి గడ్డు పరిస్థితులలో 20 వేల రూపాయలు చెల్లించలేనని, నెమ్మదిగా చెల్లిస్తానని ఇంటి యజమానికి మీరు ఒక మాట సహాయం చేయాలని తనకు ఎక్కడైనా హొటల్ లో పని ఇప్పించాలని ఆ మహిళ మంత్రిని కోరింది.

### చంద్రబాబు ఇంటిపై దాడి వైసీపీ దుర్మార్గానికి నిదర్శ నం:ఆచంట సునీత

జగ్గయ్యపేట20సెప్టెంబర్(ప్రజాపాలనప్రతినిధి) జగ్గయ్యపేట టీడీపీ అంగన్వాడీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ఇంటివద్ద విలేకరుల సమావే శం నిర్వహించారు, ఈ సమావేశంని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ఇంటిపై దాడి వైసీపీ దుర్మా ర్గానికి నిదర్శనం,చంద్రబాబుపై అవాకులు, చవాకులు పేలితే చూస్తూ ఊరుకోం–ఆచంట.సునీత తాలిబన్ల కంటే దారుణంగా రాష్ట్రంలో వైసీపీ వ్యవహరిస్తోంది. చంద్రబాబు ఇంటిపై వైసీపీ గూండాలు రాళ్ల దాడి చే యడం వాళ్ల దుర్మార్గానికి నిదర్శనం. రాష్ట్రంలో అలజడులు తప్ప అభివృద్ధి శూన్యం. అయ్యన్నపాత్రుడు మాట్లాడిన దాంట్లో తప్పేముంది. సామాన్యుడి ఆవేదనను ఆయన వెలిబుచ్చారు. ఫేక్ సీఎం, బూతుల మంత్రి, ఏం మాట్లాడారో ఒక్కసారి వైసీపీ నేతలు నెమరువేసుకోండి. నిండు అసెంబ్లీలో ఎంపీ రఘురామ కృష్ణరాజును లుచ్ఛా వెధవ అంటూ సంబోధించిన జోగి రమేష్..ఈ రోజు నీతులు చెప్పడం సిగ్గుచేటు. మం త్రి పదవి కోసం ఇంతలా దిగజారాలా.? టీడీపీ హయాంలో మీలా వ్యవహరించి ఉంటే పాదయాత్రలు జరిగేవా.? అడుగు తీసి బయట పెట్టగలిగేవారా.? చంద్రబాబు ఇంటి మీదకు కర్రలు తీసుకుని రౌడీ యి జం చేయడం.. రాక్షసత్వం. చంద్రబాబు నాయుడిపై హత్యాయత్నం చేసేందుకు వెళ్లిన జోగి రమేష్ పై కేసు పెట్టాలి. పోలీసులు చోద్యం చూడటం లా అండ్ ఆర్డర్ ఏ విధంగా వుందో అర్థమవుతోంది. ఆడబిడ్డలకు రక్షణ లేదు. సాక్షాత్తూ ఒక మాజీ సీఎం ఇంటిపై దాడి చేస్తున్నారంటే అరాచకం ఏ స్థాయిలో వుందో కనబ డుతోంది. అవాకులు, చవాకులు పేలితో జోగికి తగిన బుద్ధి చెబుతాం. పోలీసుల అలుసుతోనే జోగి రమేష్, అతని అనుచరులు ఈ దుర్మార్గానికి ఒడిగట్టార న్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రతిపక్ష నాయకుడి ఇంటి పై దాడికి యత్నించడం ఏమిటి.? చంద్రబాబును రాష్ట్రంలో తిరగనివ్వబోమని చేసిన హెచ్చరిక అతని అ హంకారాన్ని చాటుతోందన్నారు. మా ఐదేళ్ల పాలనలో మీ లాగా మేము వ్యవహరించి వుంటే ఇంట్లో నుండి కాలు బయట కూడా పెట్టేవాళ్లు కాదు. ప్రజల్లో వున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకే ఇదంతా చేస్తున్నా రు. కచ్చితంగా మిమ్మల్ని ప్రజా బోనులో నిలబెట్టి మీ నుండి రాష్ట్రాన్ని కాపాడుకుంటాం అని టీడీపీ అంగ నవాడి విభాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆ చంట సునీత తెలియపరిచారు

## ఆన్‌లైన్ టికెట్ విధానం మేమే అడిగాం: నిర్మాత కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

త్వరలోనే సీఎం జగన్‌తో భేటీ

ఆన్‌లైన్ టికెట్ విధానం తామే అడిగామని నిర్మాత కళ్యాణ్ పేర్కొన్నారు. దానితో పాటు 4 షోలు 12 గంటలలోపు పూర్తి చేయడంపై చర్చించినట్లు తెలిపారు. విద్యుత్ బిల్లుల అంశం, 100 శాతం ఆక్యుపెన్సీపై కూడా చర్చించామన్నారు. అన్ని వర్గాలు ఈ రోజు చర్చల పట్ల ఆనందంగా ఉన్నాయని, ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని తెలిపారు. సినిమా ఇండస్ట్రీకి కావాల్సినవి అన్ని ప్రభుత్వం చెప్పిందని త్వరలోనే సీఎం జగన్‌తో భేటీ అవుతామని వెల్లడించారు.

అన్ని సమస్యలపై చర్చించాం

ఆన్‌లైన్? విధానం వలన సినీ పరిశ్రమకి మేలు జరుగుతుందని నిర్మాత ఘట్టమనేని ఆది శేషగిరిరావు తెలిపారు. ఆన్‌లైన్ విధానంతో పాటు రేట్లు సవరించని కోరినట్లు తెలిపారు. అన్ని సమస్యలపై మంత్రి తో చర్చించామని, ప్రభుత్వం పూర్తిగా సహకారం అందిస్తామని చెప్పిందని వెల్లడించారు.

మరో సమావేశం ఉంటుంది

సినిమా సమస్యలపై ఏపీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని నిర్మాత డీఎన్‌వీ ప్రసాద్ పేర్కొన్నారు. సినిమా పరిశ్రమకు ఉన్న సమస్యలపై మంత్రి పేర్ని నాని, అధికారులతో చర్చ జరిగిందని దీనివల్ల తెలుగు సినిమా పరిశ్రమకు మంచి జరుగుతుందన్నారు.

## ఎన్నికల ఫలితాలపై రెండు మూడు రోజుల్లో స్పందిస్తా: పవన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఎన్నికలు ఎలాంటి పరిస్థితుల్లో జరిగాయన్న అంశానికి సంబంధించి పూర్తి సమాచారం తమ దగ్గర ఉందన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల ఫలితాలపై రెండు మూడు రోజుల్లో సంపూర్ణ విశ్లేషణతో స్పందిస్తానని తెలిపారు.

## 11 మందికి ఎదురీతేనా..?

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ మంది మంత్రుల పనితీరుపై జగన్ సంతృప్తితో లేరు.

ముందస్తుకు నో...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ముందస్తు ఎన్నికలకు ఎందుకు వెళతారు? ఆ ఆలోచన చేస్తున్నారా? ముందస్తు ఎన్నికలకు వెళితే వైసీపీ విజయం సాధ్యమేనా? ఇదీ ప్రస్తుతం వైసీపీలో జరుగుతున్న చర్చ. అయితే ముందస్తు ఎన్నికలకు వెళ్లేందుకు ఎలాంటి అవకాశాలు కన్పించడం లేదు. జగన్ ఇప్పుడు ఏపీలో బలంగా ఉన్నారు. విపక్షాలు వీక్ గా ఉన్నాయి. సంక్షేమ పథకాలతో జనం మద్దతును కోరే ప్రయత్నం జగన్ తొలి నుంచి చేస్తున్నారు. ఇప్పటికే లక్షల సంఖ్యలో కుటుంబాలను పథకాలతో తన పరం చేసుకోగలిగారు.ఇంకా జగన్ చేయాల్సి చాలా ఉంది. ఇటు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను కూడా చేసి చూపెట్టాల్సి ఉంది. దీంతో పాటు మూడు రాజధానుల అంశాన్ని కూడా తేల్చుకోవాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగకుండా జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచన చేస్తారా? అన్నది ప్రశ్న. జగన్ కు గత ఎన్నికల్లో 151 మంది ఎమ్మెల్యేలను ఇచ్చి ఏపీలో బలంగా నిలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కాదనుకుని ముందస్తు ఎన్నికలకు వెళితే చేతకానితనంగా భావించారా? అన్న సందేహం కూడా వ్యక్తమవుతుంది.నిజానికి జగన్ 2024 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తొలి నుంచి ప్రయత్నం మొదలు పెట్టారు. సంక్షేమ పథకాలను వేగవంతంగా అమలు చేసి తర్వాత మిగిలిన వాటిపై దృష్టి పెట్టాలనుకున్నారు. కానీ అనుకోకుండా కరోనా రావడం దాదాపు రెండేళ్లు కరోనాతోనే సమయం గడిచిపోవడంతో అనుకున్న పనులను పూర్తి చేయలేకపోయారు. ఇటు పార్టీని బలోపేతం చేసుకోవడంతో పాటు ప్రభుత్వ పరంగా అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకోవాల్సి ఉంది. జగన్ డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన పేదలకు ఇంటిస్థలాలు, పక్కా ఇళ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. ఇది పూర్తి స్థాయిలో అమలు కావాలంటే ఇంకా సమయం పడుతుంది.

## వూట్ల నాగమణికి ఘన సన్మానం

పెనుగంచిప్రోలు20సెప్టెంబర్(ప్రజా పాలనప్రతినిధి) ఇ టీవల జడ్పిటిసి ఎలక్షన్ లో అత్యధిక మెజార్టీతో గెలి చిన మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు సతీమణి వూట్ల నాగమణిని శాలువాతో ఘన సన్మానం చేసిన రాష్ట్ర బిసి కృష్ణ బ లిజ పూసల కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి రాష్ట్ర వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు చేని రాంబాబు ఈ సందర్భంగా రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి మాట్లాడుతూ ఈ ఘన విజయం రాష్ట్ర ముఖ్యమం త్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన న వరత్నాలు ప్రతి ఇంటికి,గడపగడపకుచేరటం వల్ల ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప ట్టం కట్టారని అదే విధంగా మన బడుగు బలహీన వ ర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి శాసనసభ్యులు మరి యు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆశీస్సు లతో జగ్గయ్యపేట నియోజకవర్గంలోనికనీవినీఎరుగనిరీతిలో ఉదయభాను కృషితో వారి కష్టాన్ని గుర్తిం చి ప్రజలు అత్యధికమైన మెజార్టీతో జడ్పీటీసీలు ఎం పీటీసీలు అత్యధిక మెజార్టీతో పా ర్టీకి పట్టం కట్టారన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

జగ్గయ్యపేట20సెప్టెంబర్(ప్రజా పాలనప్రతినిధి) మం డలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన గ డ్డం రాంబాబు, చలమల పుష్పవతి లకు ముఖ్యమం త్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్, సామినే ని ఉదయభాను పంపిణీ చేశా రు. సోమవారం పట్టణంలోని వారి నివాసంలో జరిగి న కార్యక్రమంలో గ్రామానికి చెందిన గడ్డం రాంబాబు కు రూ. 40 వేలు, చలమల పుష్పవతి రూ. 80 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారికి అందజేశారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు

నందిగామసెప్టెంబర్20ప్రజాపాలనప్రతినిధి: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో సోమవారం నిర్వహించిన కమిటీ సాధారణ సమావేశంలో శాసన సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పా ల్గొన్నారు ,ఈ సమావేశంలో ప్రధాన ఎజెండాగా జూన్– జూలై –ఆగస్టు నెలల ఆదాయ –వయ్యాలను పరిశీలిం చి ఆమోదించారు. అనంతరం మార్కెట్ యార్డ్ ఆవర ణలోని గోడౌన్ లను ,జాతీయ రహదారి వైపు గల క మర్షియల్ కాంప్లెక్స్ షాపులనుఅయనపరిశీలించారు ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు ,వైస్ ఛైర్మన్ గొనేల సీతా రామయ్య ,సెక్రటరీ మరియు సూపరిడెంట్ ,కమిటీ డైరె క్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి ఉద్యోగులకు ఒక న్యాయం, బహుజన ఉద్యోగులకు ఒక న్యాయమా..?: ఆంధ్ర బహుజన ప్రజావేదిక




అనంతపురం,సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన "ప్రెస్ మీట్" నందు రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష ఆఫీసు నందు మూడే ఏళ్ల కాల పరిమితితో ఫారిన్ సర్వీసుపై రెండు ఏళ్ల క్రితం హెచ్.గురుప్రసాద్ ను అలెస్కో పోస్టు నందు, అలాగే మోహిద్దీన్ సాలెహ ను ఎఎఎం(ఉ) పోస్టు నందు నియమించడం జరిగింది. డిఇఓ శ్యాముల్ గారు బదిలీపై వెళ్తూ వీరిపై ఎలాంటి అవినీతి ఆరోపణలు కాని, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించినట్లు గాని తదితర విధి నిర్వహణ వ్యతిరేక అంశాలు లేకపోయినా మాతృ శాఖకు సరెండర్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం దుర్మార్గం. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఖండిస్తూ వీరిని వెంటనే యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇదే సమగ్ర శిక్షలో ఏపీఓగా పనిచేస్తున్న రెడ్డి కులానికి చెందిన అమరనాథ్ రెడ్డిని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఎఎస్ఓ కు సంబంధించి ఎలాంటి అర్హతలు లేకపోయినా అక్రమంగా నియమించడం జరిగింది.

కనగానిపల్లి మండల విద్యాశాఖ అధికారిగా శ్రీమతి అరుణమ్మ గారు తన ఎం.ఆర్.సి. నందు డేటా ఎంట్రీ ఆపరేటర్ గా మోహన్ రెడ్డి అనే అతను మూడు సంవత్సరాలుగా తన డ్యూటీని సక్రమంగా నిర్వర్తించకుండా, నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నాడని పలుమార్లు డిఇఓ కు మరియు ఎపిసి కి సమస్యను నివేదించడం జరిగింది. అయితే మోహన్ రెడ్డి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవడానికి రెడ్డి కులానికి చెందిన దివాకర్ రెడ్డి(ఐఇసిఓ) ను నియమిస్తే అతను రెండు నెలలు అయినా ఎలాంటి విచారణ జరపలేదు, చర్యలు తీసుకోలేదు. వీటి కారణంగా ఎంఇఓ అరుణమ్మ గారు ఆతని ఒత్తిడిని తట్టుకోలేక మెడికల్ లీవ్ లో వెళ్లిన దుస్థితి కల్పించారు. వీటి అన్నింటిని పరిశీలించి చూస్తే రెడ్డి ఉద్యోగులకు ఒక న్యాయం, బహుజన ఉద్యోగులకు ఒక న్యాయం జరుగుతావుంది. హెచ్.గురుప్రసాద్ ను, మోహిద్దీన్ సలెహ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఎంఇఓ అరుణమ్మ దగ్గర పనిచేస్తున్న మోహన్ రెడ్డిపై వెంటనే చర్యలు తీసికొని, ఆమెకు న్యాయం చేయాలి. లేనియెడల తీవ్రతర ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగును. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీసీ/ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడుగు శ్రీనివాసులు, ఆర్.ఇ.ఎఫ్.రాయలసీమ అధ్యక్షులు ఎం.డి.నాగభూషణం, ఆర్.ఇ.ఎఫ్.రాష్ట్ర ఉపాధ్యక్షులు వలిగొండ రామకృష్ణ, కోటిమల్లేష్ తదితరులు పాల్గొన్నవారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపించాయి: ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం, సెప్టెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) :ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలే గెలుపుబాట అని భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఉండి నియోజకవర్గంలోని కాళ్ల మండల జడ్పిటిసిగా ఎన్నికైన పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఆయనను అభినందించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని ముఖ్యమంత్రి జగన్ నవరత్న పథకాల రూపంలో ప్రతి ఇంటికి అమలుచేస్తూ ప్రజా మన్ననలను పొందుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన పంచాయితీ, మున్సిపల్, కార్పొరేషన్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో 95 శాతానికి పైగా ఫలితాలను తమపార్టీ గెలుచుకుందని ఆయన అన్నారు. ఒకప్రక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్ పరిపాలన సాగిస్తున్నారని నూతనంగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన నాయకులు నిత్యం ప్రజల్లోఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాళ్ల మండలానికి చెందిన పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## స్పందనలో 32 వినతులు స్వీకరణ



నరసాపురం, సెప్టెంబరు:20 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డివిజన్ లోని వివిధ గ్రామాలనుండి వచ్చిన ప్రజలనుంచి సుమారు 32 వినతులను సబ్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ స్వీకరించారు. ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీచేశారు. స్పందన కార్యక్రమానికి ఉదయం10 గంటలకే అధికారులు హాజరు కావాలని హాజరుకాని వారిపై చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ అన్నారు. ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ తమ వినతులను అందజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి యస్.వి.సుబ్రహ్మణ్యం, వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారు: ఎస్.మల్లి



కావలి సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి : ప్రభుత్వ భూములను ,ఎస్సి ,ఎస్టీ భూములకు పర్మిషన్ లు లేకుండా అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు నిర్వహిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారని దళిత సంఘర్షణ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి ఆరోపించారు. సోమవారం ఆర్డిఓ శీనా నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కన్వర్షన్ సర్టిఫికేట్ ,మున్సిపాలిటీ అప్రూవల్ లేకపోయిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు లేఅవుట్లు ఎలా వేస్తారని అధికార్లకే తెలియాలని అన్నారు. డివిజన్ లో ఒక్క ఎకరా కూడా పంట వేయడానికి వీలులేకుండా రైతుకు ఉరి వేస్తున్నారని అన్నారు.కప్పరాళ్ల తిప్ప 25 ఎకరాల ప్రభుత్వ భూమిని రాత్రిపూట రైల్వే మూడవ లైన్ కు ,పగలు జువ్వల్ దీన్నేకు తరలిస్తున్నట్లు చెప్పడం ,అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారని అన్నారు.అలాగే తిప్పలో 10 ఎకరాలు 25 అడుగుల లోతు త్రవ్వకాలు జరిపి కోట్ల రూపాయలు విలువ చేసే భూములను నాశనం చేశారని వాపోయారు.అమలూరు లో 150 ఎకరాలలో గ్రావెల్ త్రవ్వకాలు జరుపుతూ ,గ్రావెల్ వాహనాలు రాకపోకలు జరగటం వలన రోడ్లు ,వంతెనలు నాశనం చేశారని ఆరోపించారు. కావలి రూరల్ మండలం మన్నంగి దీన్నే లో గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన 6 ఎకరాల భూములను ,తాళ్లపాలెం చెరువులో నిత్యం వందల ట్రక్కుల గ్రావెల్ తరలిస్తున్నారని అన్నారు. అక్రమ గ్రావెల్ త్రవ్వకాల వల్ల కె.కె గుంటలో ఇద్దరు పిల్లలు ,తాళ్లపాలెం చెరువులో ,ముసునూరు దళిత వాడలో ఇద్దరు పిల్లలు మరణించారని తెలిపారు. అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పి ఇష్టం వచ్చినట్లు అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు జరిపి కోట్ల రూపాయలు గడిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారని అన్నారు. సంబంధిత అధికారులు విచారణ చేపట్టి అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు జరపకుండా ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపాలు ,విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట నియోజకవర్గంలో ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికలు క్లీన్ స్వీప్ చేసిన వైఎస్సార్సీపీ



నరసరావుపేట, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: 36 ఎంపిటిసి స్థానాలు, 2 జెడ్పీటీసీ మొత్తం స్థానాల్లో వైఎస్సార్సీపీ విజయకేతనం.ఎమ్మెల్యే గోపిరెడ్డి నివాసం వద్ద ఘనంగా విజయోత్సవ సంబరాలు. నియోజక వర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు మరియు విజయం సాధించిన ఎంపిటిసి,జెడ్పీటీసీ లకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వైఎస్సార్సీపీ సంక్షేమ పాలనకు ప్రజలు మరోసారి పట్టం కట్టారుఎమ్మెల్యే గోపిరెడ్డి .

## జెడ్పీటీసీగా రణస్తుల కనకదుర్గ విజయఢంకా



ఉండి, సెప్టెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటీసీ అభ్యర్థిగా పోటీచేసిన రణస్తుల కనకదుర్గ ఆదివారం వెలువడిన ఫలితాలలో భారీ మెజారిటీతో విజయం సాధించారు. మండలానికి చెందిన ఉండి గ్రామనివాసి రణస్తుల కనకదుర్గ ఈ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థిగా బరిలో నిలవగా టీడీపీ అభ్యర్థిగా కరిమెరక హేమలత, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పరసా శిరీష, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా చెక్కా సుమలు పోటీచేశారు. ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో టిడిపి అభ్యర్థి హేమలతకు 9,845 ఓట్లు పోలవ్వగా కాంగ్రెస్ అభ్యర్థి పరసా శిరీషకు 302 ఓట్లు, చెక్కా సుమకు 743 ఓట్లు పోలయ్యాయి. వీరిపై వైసీపీ అభ్యర్థి రణస్తుల కనకదుర్గ 22,334 ఓట్లను సాధించి భారీ విజయం సాధించారు. ఈ సందర్భంగా కనకదుర్గ మాట్లాడుతూ తన విజయంకోసం నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అహర్నిశలు సమిష్టి కృషి చేశారని వారందరికీ పేరుపేరునా తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

## ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిని కలిసిన ఎంపీటీసీ, జడ్పీటీసిలు



ఏలూరు సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గం శాసనసభ్యులు కొఠారు అబ్బాయి చౌదరి జరిగిన ఎం పి టి సి జడ్పీటీసీ ఫలితాలలో వైసిపి అభ్యర్థులు భారీ మెజార్టీతో శాసన సభ్యులు వారిని పార్టీ ఆఫీసులో కలవడం జరిగింది పెదపాడు మండలం జడ్పిటిసి గా శ్రీ గంటా ప్రసాద్ సతీమణి గంటా పద్మశ్రీ గెలుపొందిన సందర్భంగా కొండలరావు పాలెం పార్టీ కార్యాలయంలో దెందులూరు శాసనసభ్యులు వారిని మర్యాదపూర్వకంగా మరియు కొఠారు రామచంద్రరావు గారిని కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు వారి వెంట వైసీపీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు..

## వ్యాపారుల నమోదు, ఖాతా నిర్వహణ సేవలను తెలుగులో ప్రారంభించిన అమెజాన్

సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: పండగ సీజన్‌కు ముందు అమెజాన్ ఇండియా తమ వ్యాపారుల నమోదు, ఖాతాల నిర్వహణ సేవలను తెలుగులో నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు వ్యాపారులు అమెజాన్. ఇన్‌లో తెలుగు, బెంగాలీ, గుజరాతీ, హిందీ, కన్నడ, మరాఠీ, మలయాళం, తమిళం, ఇంగ్లీషు లాంటి 8 భాషల్లో దేంట్లోనైనా నమోదుచేసుకుని, తమ ఆన్‌లైన్ వ్యాపారాలు చేసుకోవచ్చు. ఈ ప్రాంతీయ భాషలద్వారా వ్యాపారులు తొలిసారి అమెజాన్ వ్యాపారిగా నమోదుకావడం నుంచి ఆర్డర్ల నిర్వహణ, ఇన్వెంటరీ, తమ పనితీరు అంచనా – ఇవన్నీ తమ భాషలోనే చేయొచ్చు. ఇదంతా అమెజాన్ సెల్లర్ వెబ్‌సైట్ తో పాటు మొబైల్ యాప్ లోనూ ఉంది. "భారతదేశంలో 2025 నాటికి కోటి ఎంఎస్ఎంఈలను డిజిటైల్ చేస్తామన్న మా మాట మేరకు.. మా వ్యాపారులు ఈ–కామర్స్‌ను ఉపయోగించుకుని తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోవడంలో ఉన్న సవాళ్లను అధిగమించడం చాలా ముఖ్యం. భారతీయ ఎంఎస్ఎంఈలు ఎదుర్కొనే సమస్యల్లో భాష చాలా ముఖ్యమైనది. ఇప్పుడు ఖాతాల నిర్వహణ సేవలనూ తెలుగులోకి తేవడంతో ఎంఎస్ఎంఈలు ఆన్‌లైన్ వ్యాపారం చేయడం చాలా సులభం అవుతుంది" అని అమెజాన్ ఇండియా సెల్లర్ పార్టనర్ సర్వీసెస్ డైరెక్టర్ సుమిత్ సహాయ్ తెలిపారు.




ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 21, సెప్టెంబరు 2021

# తెలుగు ఖ్యాతి ప్రపంచవ్యాప్తి

తెలుగు ప్రపంచం రెండు తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాదు. దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి సైతం ఖండఖండాంతరాల వరకు విస్తరించిన ఘనత గలది మన తెలుగుజాతి. తొలి తరాల్లో విదేశాలకు వెళ్లిన తెలుగు ప్రముఖులు ఖండాంతరాలలో మన ఖ్యాతిపతాకాన్ని ఎగురవేశారు. విదేశాల్లో స్థిరపడ్డ మన తెలుగువారు ఇప్పుడు కూడా అదే పరంపరను కొనసాగిస్తున్నారు. ఇప్పుడు అమెరికాలోని తెలుగువాళ్లు సొంత విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఐదేళ్ల కిందట ప్రారంభమైన సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం శాన్‌వాకిన్ జిల్లా పరిధిలోని ట్రేసీ పట్టణానికి చేరువలో అరవైఏడు ఎకరాల సువిశాల స్థలంలో ప్రపంచస్థాయి విద్యాప్రాంగణ నిర్మాణాన్ని తలపెట్టింది. దీనికి సీనియర్ కాలేజ్ అండ్ యూనివర్సిటీ కమిషన్ గుర్తింపు లభించడం విశేషం. తెలుగు ప్రజలు గర్వించదగిన పరిణామం ఇది. ఖండాంతరాలలో తెలుగువారి కీర్తపతాక రెపరెపలకు దోహదపడిన తొలితరం ప్రముఖులను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ముఖ్యంగా తెలుగునేలకు వెలుపలి నుంచి కృషి కొనసాగించిన మహానుభావులను తలచుకోవాలి. రష్యాలో పనిచేస్తూ ఉప్పల లక్ష్మణరావు, ఇంగ్లండ్‌లో పనిచేస్తూ గూటాల కృష్ణమూర్తి గత శతాబ్దిలోనే తెలుగు వెలుగులను విదేశాలకు విస్తరించారు. వృక్షశాస్త్రవేత్తగా జగదీశ్‌చంద్ర బోస్ వద్ద పరిశోధనలు కొనసాగించిన ఉప్పల లక్ష్మణరావు, కమ్యూనిజం వైపు ఆకర్షితులై రష్యా వెళ్లారు. రష్యన్ నుంచి తెలుగులోకి దాదాపు నలభైకి పైగా పుస్తకాలను అనువదించారు. రష్యన్%--%తెలుగు నిఘంటువును నిర్మించారు. స్వాతంత్ర్యోద్యమ నేపథ్యంలో రాసిన 'అతడు%--%ఆమె' నవల, 'బతుకు పుస్తకం' ఆత్మకథ సహా పలు రచనలు ఉప్పల స్థానాన్ని తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిపాయి. ఇక ఇంగ్లిష్ సాహిత్యం చదువుకున్న గూటాల కృష్ణమూర్తి 'లండన్ టైమ్స్' పత్రికలో గుమస్తా ఉద్యోగం కోసం లండన్ చేరుకున్నారు. అక్కడే పీహెచ్‌డీ పూర్తి చేసి, ఇన్నర్ లండన్ ఎడ్యుకేషనల్ అథారిటీ సర్వీస్‌లో చేరి, వివిధ కళాశాలల్లో అధ్యాపకుడిగా పనిచేశారు. మహాకవి శ్రీశ్రీ చేతిరాతతో 'మహాప్రస్థానం' ముద్రించడమే కాకుండా, ఆయన స్వయంగా చదివిన 'మహాప్రస్థానం' ఆడియో టేపును రికార్డు చేశారు. ఉప్పల, గూటాల ఇద్దరూ తెలుగునేలకు వెలుపల ఒడిశాలో పుట్టి పెరిగిన వారే! ప్పల లక్ష్మణరావు బరంపురంలో, గూటాల కృష్ణమూర్తి పర్లాకిమిడిలో పుట్టారు. ఒడిశాలోని ఈ రెండు పట్టణాలూ అప్పట్లో ఒకే జిల్లాలో%--%గంజాం జిల్లాలో ఉండేవి. పర్లాకిమిడి ఇప్పుడు గజపతి జిల్లా కేంద్రమైంది. తెలుగునేలకు వెలుపల ఉన్న ఈ రెండు పట్టణాలూ ఆధునిక తెలుగు భాషా సాహిత్యాల్లోని కీలకమైన మలుపులకు కేంద్రస్థావరాలుగా నిలిచాయి. వ్యావహారిక భాషోద్యమ సారథి గిడుగు రామమూర్తి పర్లాకిమిడి కేంద్రంగానే తన ఉద్యమాన్ని కొనసాగించారు. తెలుగు పత్రికారంగంలో వాడుక భాషను ప్రవేశపెట్టిన ఘనత గిడుగువారి శిష్యుడు తాపీ ధర్మారావుకు దక్కుతుంది. తాపీవారు బరంపురంలోని ఖల్లికోట కళాశాలలో గణితశాస్త్ర అధ్యాపకుడిగా కొన్నాళ్లు పనిచేశారు. తన మిత్రుడు దేవరాజు వెంకట కృష్ణారావుతో కలసి బరంపురంలో 'వేగుచుక్క గ్రంథమాల'ను స్థాపించారు. దేవరాజు వెంకట కృష్ణారావు తెలుగులో తొలి డిటెక్టివ్ నవల 'వాడే వీడు' రచించారు. తెలుగునేలకు వెలుపల పురుడు పోసుకున్న వ్యావహారిక భాషోద్యమం, డిటెక్టివ్ సాహిత్యం తర్వాతికాలంలో తెలుగు భాషా సాహిత్యాలపై చూపిన ప్రభావం సామాన్యమైనది కాదు. తెలుగులో తొలి డిటెక్టివ్ నవలా రచయితగా మాత్రమే కాదు, గళ్లనుడికట్టు పదప్రహేళిక సృష్టికర్తగా కూడా దేవరాజు వెంకట కృష్ణారావు సాధించిన ఘనత చిరస్మరణీయం. తెలుగునేలకు వెలుపల దేశంలోని పలు రాష్ట్రాల్లోనూ, వివిధ దేశాల్లోనూ తెలుగువాళ్లు భాషా సాంస్కృతిక సంఘాలను ఏర్పాటు చేసుకుని, భాషా సాంస్కృతిక పరిరక్షణ కోసం ఇతోధికంగా కృషి చేస్తున్నారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో తెలుగు భాషా సాంస్కృతిక సంస్థలు నేటికీ క్రియాశీలకంగానే పనిచేస్తున్నాయి. అమెరికా, యూరోప్, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, గల్ఫ్, తూర్పు, ఆగ్నేయాసియా దేశాల్లోనూ తెలుగువారు తమ ఉనికిని చాటుకుంటూనే ఉన్నారు. మయన్మార్‌లో కొద్ది దశాబ్దాలుగా పరిస్థితులు అస్తవ్యస్తంగా మారాయి గానీ, బ్రిటిష్ హయాంలో తెలుగువాళ్లు గణనీయమైన సంఖ్యలోనే అక్కడకు వలస వెళ్లేవారు. అప్పట్లో అది బర్మా. దాని రాజధాని రంగూన్. తెలుగువాళ్లు రంగూన్‌నే 'రంగం'గా పిలుచుకునేవారు. ఇప్పటికీ వ్యాప్తిలో ఉన్న ఆనాటి జానపద గేయాల్లోనూ, సామెతల్లోనూ వినిపించే 'రంగం' రంగూనే! అప్పట్లో బర్మాలో మూడు తెలుగు దినపత్రికలు నడిచేవంటే ఇప్పటి తరానికి నమ్మశక్యం కాదు గానీ, అది వాస్తవ చరిత్ర. తెలుగు రాష్ట్రాలకు దూరంగా మనుగడ సాగిస్తున్న తెలుగు ప్రజలు, తమ ప్రాంతాల్లోని ప్రభుత్వాల సహకారం ఉన్నా, లేకున్నా, తమ భాషా సంస్కృతులను కాపాడుకోవడానికి తమ శాయశక్తులా కృషిని కొనసాగిస్తూనే ఉన్నారు. తెలుగు భాషలో విద్యాబోధనకు అవకాశాలు లేని ప్రాంతాల్లో తమ పిల్లలు కనీసం తెలుగు మాటలనైనా మరచిపోకుండా ఉండేందుకు స్వచ్ఛందంగా తెలుగు బడులు సైతం నిర్వహిస్తున్నారు.

మన దేశంలోని పలు రాష్ట్రాల్లోనే కాకుండా, తెలుగువారు ఉండే కొన్ని దేశాల్లో ఇలాంటి పరిస్థితులు ఉంటే, మరికొన్ని దేశాల్లోని విశ్వవిద్యాలయాలు ఎంతో ఉదారంగా తెలుగు బోధన, పరిశోధనలకు ఆస్కారం కల్పిస్తుండటం విశేషం. విదేశాల్లో సొంత విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని ఏర్పాటు చేసుకున్న ఘనతను తమిళులు మనవాళ్ల కంటే ముందే సాధించారు. ఏదేమైతేనేం, సిలికానాంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంగణం ద్వారా తెలుగు అంతర్జాతీయ భాషగా వెలుగొందగలదని ఆశించవచ్చు.

## ఆరేళ్ళ పాపకోసం ...

అర్ధరాత్రి
సగం నిద్ర
రైలు పెట్టెలో
కిటికీ పక్కన వ్యూలో
జాబిలి రెచ్చిపోతోంది
చల్లగాలిలో వెన్నెల స్నానం
పొలాలు దాటిపోతున్నాయి
ఊళ్ళు, ఇళ్ళు చిరునామాలు లేని
ఉత్త చిత్తు కాగితాల్లా ఎగిరిపోతున్నాయి
ఒంటరి మనుషుల్లా వెలగలేని దీప స్తంభాలు
చీకట్లో తలొంచుకు నిలబడ్డాయి
అంతా కాంతి రహితం ..!
నీది నాది అంటూ ఏమీ లేదు
బండి నడిపే వాడు ఏ ప్రాణానికి
పూచీ కానే కాదు
గుప్పెడంత వెలుతురులో
కంటికి కనబడని గమ్యం చేరడానికి
శూన్యంలో హారన్‌తో వెతుకులాట
భూమి బంతిలా బోగీలతో పోటీగా పరిగెడుతున్నట్టు ఊహ
ముందుకు వెళ్తున్నా
కాలం తన అహంతో మళ్ళీ అందర్నీ
వెనక్కు లాక్కుపోతున్నతనం
వాయువేగానికి చిగురుటాకులు తెగిపడుతున్న నిశబ్దం
ప్రయాణం ఆగినప్పుడల్లా
ఆపుదామని ఆలోచన చేసినప్పుడంతా
దేహమూ మనస్సు
ఒకటే కుదుపులు
ఇనుప దారి మీద
అనేకానేక సమూహాల భారం
లోహ సంఘర్షణ
ఏది కఠినం... ఏది సున్నితం
కంకర ఎగిరి పడుతుంది
స్లీపర్లు ఒంగిపోతాయి
బరువు... బరువు...
ఎన్నో వర్ణాల బరువు .. వర్గాల బరువు
రైలు మోస్తుందా.. భూమి మోస్తుందా...
అయోమయం
నమ్మలేం కాని...!
రైల్వే స్టేషన్ ఒక ఉపఖండం
ఆగిన ప్రతి చోటా ఆకలి అరుపులు
తప్పుకుని దారిమ్మని సిగల్ లైటుకు
సైరన్ కూత బెదిరింపు
ట్యాప్ దాహం తీరిక పరిగెత్తే వాళ్ళు
చలిగది నుంచి ప్లాట్ఫామ్‌ని చూసే అసహ్యపు చూపులు
ఇంతా చేసి ఆ చక్రాల కంటిన
నెత్తుటి మరకలు ఎవరూ చూడలేరు
అపరాధుల నిరపరాధుల రక్తం అని వేరే ఏం ఉండవు
అంతా అదే జిగురు తనం!
ఎక్కడో ఓ చోట ప్రయాణం ముగుస్తుంది
రాత్రితో పాటు
చందమామ మాయమై
సూర్యుడు వచ్చే లోపు
దినపత్రిక నిండా రక్తపు మరకలు
అక్షరాల నిండా వికారపు విసుగు
మూసివేయబడుతున్న పత్రిక మడతల మధ్యలో నుంచి
పూలు నలిపేయబడుతున్న చప్పుడు
మెదడు పొరల ఊహల్లో వేయి ఆలోచనలు
ఇకపై ఎప్పుడు రైలు శబ్దం విన్నా
ఆరేళ్ళ పసిపాప
అత్యాచారపు ఆక్రందనలాగానే వినబడుతుంది!

...వి

# తెలుగు సాహిత్యం ని సుసంపన్నం చేసిన సాహితి వేత్త గురజాడ అప్పారావు

**(నేడు గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా...)**



"దేశమును ప్రేమించుమన్న ,మంచి అన్నది పెంచుమన్నా,వొట్టి మాటలు కట్టి పెట్టవొయి, గట్టి మేలు తల పెట్టవొయి,పాడి పంటలు పొంగి పొరలె దారిలో నువ్వుపాటు పడవొయి,తిండి కలిగితే కండ కలదోయి,కండ కలవాడె మనిసోయి. ఇలాంటి ఎన్నో రచనలు చేసి తెలుగు సాహిత్య రంగంలో తన కంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న సాహితీ కారుడు, దృవతార, గురజాడ అప్పారావు.వీరు1862 సెప్టెంబర్ 21 న జన్మించారు. విశాఖపట్నం జిల్లా యలమంచిలి మండలం రాయవరం గ్రామములో వెంకట రామదాసు, కౌసల్య ద%శీ%పతులకు వీరు జన్మించాడు. గొప్ప రచయిత. గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు, హేతువాది. 19 వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకంలోనూ అతను చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయి. అతను ప్రజలందరికీ అర్ధమయ్యే జీవ భాషలో రచనలు చేసారు. వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నాటకంలో అతను సృష్టించిన గిరీశం, మధురవాణి రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు.అతనుకు స్య మలరావు అనే తమ్ముడు ఉన్నాడు. గురజాడ అప్పారావు కుటుంబం వారి తాతల కాలంలో కృష్ణా జిల్లా గురజాడ గ్రామం నుండి విశాఖ మండలానికి వలస వచ్చింది. అప్పారావు తండ్రి విజయనగరం సంస్థానంలో పేష్కారుగా, రెవిన్యూ సూపర్వైజరు గాను, ఖిలేదారు గానూ పనిచేసారు. తన పదవ ఏట వరకు అప్పారావు చీపురుపల్లిలో చదువుకున్నారు. తర్వాత, వారి తండ్రి కాలం చెయ్యటంతో, విజయనగరానికి వచ్చారు. ఇక్కడ చాల పేదరికంలో వారాలు చేసుకుంటూ చదువు కొనసాగించారు. ఈ సమయంలో అప్పటి ఎమ్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ సి. చంద్రశేఖర శాస్త్రి ఇతనును చేరదీసి ఉండడానికి చోటిచ్చారు. 1882లో మెట్రిక్యులేషను పూర్తిచేసి, తర్వాత 1884లో ఎఫ్. ఎ చేసారు. ఇదే సంవత్సరంలో ఏం. ఆర్. హై స్కూలులో టీచరుగా చేరారు. విజయనగరంలో బి.ఏ చదువుతున్నపుడు వాడుక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి అతనుకు సహాధ్యాయి. వారిద్దరూ ప్రాణస్నేహితులు. ప్రతి ఏటా గురజాడ జన్మదిన వేడుకను రాయవరం ప్రజలు ఘనంగా నిర్వహిస్తారు. 1885లో అప్పారావు అప్పల నరసమ్మ ని వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం - ఇద్దరు కుమార్తెలూ, ఒక కుమారుడు. 1887లో మొదటి కుమార్తె ఓలేటి లక్ష్మి నరసమ్మ జన్మించింది. 1890లో కుమారుడు వెంకట రామదాసు, 1902లో రెండవ కుమార్తె పులిగెడ్డ కొండయ్యమ్మ జన్మించింది.అప్పటి కళింగ రాజ్యంగా పేరుపొందిన విజయనగరంలోనే అప్పారావు నివసించారు. విజయనగర సంస్థాన పూసపాటి గజపతి రాజులతో అతనుకు మంచి సంబంధాలు ఉండేవి. 1887లో విజయనగరం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అతను మొదట ప్రసంగించారు. ఇదే సమయంలో సాంఘిక సేవకై విశాఖ వాలంటరీ సర్వీసులో చేరారు. 1889లో ఆనంద గజపతి డిబేటింగ్ క్లబ్బుకు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇదే సమయంలో తమ్ముడు శ్యామలరావుతో కలిసి ఆంగ్లంలో పద్యాలు రాసారు. వీరు రాసిన ఆంగ్ల పద్యం సారంగధర, ఇండియన్ లీషర్ అవర్లో చదివినప్పుడు అందరూ మెచ్చుకున్నారు. అప్పుడే కలకత్తాలో ఉన్న రీస్ అండ్ రోయిట్ ప్రచురణకర్త శ్రీ శంభుచంద్ర ముఖర్జీ విని, అప్పారావును తెలుగులో రచన చేయడానికి ప్రోత్సహించారు. ఆంగ్లంలో యెంత గొప్పగా వ్రాసినా అది పరభాషేనని, తన మాతృభాషలో వారు ఇంకా గొప్పగా వ్రాయగలరని అతడన్నాడు. ఇండియన్ లీషర్ అవర్ ఎడిటరు గుండుకుర్తి వెంకట రమణయ్య కూడా అతనిని ఇదే త్రోవలో ప్రోత్సహించాడు. 1891లో విజయనగర సంస్థానంలో సంస్థాన శాసన పరిశోధకునిగా గురజాడ నియామకం పొందారు. 1897లో మహారాజా ఆనంద గజపతి చిన్న వ్యాధితో కాలం చేసినప్పుడు, రీవా మహారాణి, అప్పల కొండమాంబ గారికి వ్యక్తిగత కార్యదర్శిగా అప్పారావు నియమితు డయ్యారు. 1884లో మహారాజా కాలేజి వారి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరారు. 1886లో డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో హెడ్ క్లర్కు పదవినీ, 1887లో కళాశాలలో అధ్యాపక పదవినీ నిర్వహించారు. 1886లో రాజా వారి ఆస్థానంలో చేరారు. 1911లో మద్రాసు యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో సభ్యత్వం లభించింది. గిడుగు రామమూర్తితో కలిసి వాడుక భాషా వ్యాప్తికి ఉద్యమించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కన్యాశుల్కము నాటకాన్ని 1890 ప్రాంతాల్లో పూర్తి వాడుక భాషలో రచించారు . ఆ రోజుల్లో ప్రబలంగా వున్న కన్యాశుల్కము, వేశ్యావృత్తి వంటి దురాచారాలపై విమర్శ ఈ నాటకానికి కథావస్తువు. 1892లో నాటకపు తొలి ప్రదర్శన జరిగింది. 1897లో కన్యాశుల్కము తొలి కూర్పును మహారాజా ఆనంద గజపతికి అంకితమిచ్చారు. ఇప్పుడు మనకు దొరుకుతున్న కన్యాశుల్కము రెండవ కూర్పును 1909లో రచించారు. 1892లో గురజాడ వారి కన్యాశుల్కము నాటకాన్ని తొలిసారిగా ప్రదర్శించారు. మొదటి ప్రదర్శనకే ఎంతో పేరు వచ్చింది. దీనితో సాహిత్యంలో వాడుక భాష ప్రయోగానికి ఒక రకంగా నాంది పలికింది అని చెప్పవచ్చు. సాంఘిక ఉపయోగంతో పాటు రసజ్ఞుల ఆనందానికి కూడా వాడుక భాష వాడవచ్చని ఈ నాటకం నిరూపించింది. దీని విజయంతో, అప్పారావు ఈ ఆలోచన సరళిని అవలంబించి ఇతర సాహిత్యకర్తలను వెదకసాగారు. ఈ సరళికి అతని చిన్ననాటి స్నేహితుడు చీపురుపల్లిలో తన సహాధ్యాయి అయిన గిడుగు రామమూర్తి ముఖ్యుడు. వాడుక భాష ప్రయోగానికి వ్యతిరేకి అయిన కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి కూడా ఈ నాటకం సాహితీ విలువలను ప్రశంసించడంతో అప్పారావుకు ఎంతో పేరు వచ్చింది. 1896లో ప్రకాశిక అన్న పత్రికను మొదలుపెట్టారు. 1897లో కన్యాశుల్కాన్ని వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు వారు ప్రచురించారు. అప్పారావు దీన్ని మహారాజా ఆనంద గజపతికి అంకితం ఇచ్చారు. 1909 ఆరోగ్యం కుదుట పడడానికి నీలగిరి కొండల్లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో కన్యాశుల్కం తిరగ రాసారు. 1910లో రాసిన దేశమును ప్రేమించుమన్నా అనే దేశభక్తి గీతం ఎంతో ప్రసిద్ధి పొందింది. 1911లో మద్రాసు విశ్వవిద్యాలయం బోర్డు అఫ్ స్టడీ లో నియమించబడ్డారు. అదే సంవత్సరంలో, స్నేహితులతో కలిసి ఆంధ్ర సాహిత్యపరిషత్తు ప్రారంభించారు. 1913లో అప్పారావు పదవీ విరమణ చేసారు. అప్పటినుండి అనారోగ్యంతో బాధపడేవారు. ఇదే సమయంలో మద్రాస్ విశ్వవిద్యాలయం వారు "ఫెలో"తో గౌరవించారు. చివరికి, 53 సంవత్సరాల వయసులో 1915 నవంబర్ 30 న గురజాడ అప్పారావు మరణించారు. 20వ శతాబ్ది తొలినాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు తన సహాధ్యాయి గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం నడిపారు. వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో గ్రాంధిక భాషావాదులతో అలసట ఎరగకుండా తలపడ్డారు. గిడుగు వాదనాబలానికి, గురజాడ రచనాశక్తి వ్యావహారిక భాషోద్యమానికి వినియోగపడ్డాయి. పుత్తడి బొమ్మ పూర్ణమ్మ గుర్తింపు పొందింది. వీరిని ప్రతీ కవి,రచయిత స్ఫూర్తి గా తీసుకుని రచనలు చేయాలి. వీరి జీవిత చరిత్ర ని అధ్యయనం చేయాలి. వీరి జయంతి ని సామాజిక దూరం పాటిస్తూనే జరుపుకుందాం. వీరిని స్మరించుకుందాం.

**రావుల రాజేశం,**
**జమ్మికుంట,కరీంనగర్ జిల్లా..**

## అత్యంత మెజారిటీ సాధించిన అన్నవరపు ఎలిజబెత్ రాణి



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి : మండల పరిధిలోని 25 ఎమ్ పి టి సి సెగ్మెంట్ లు ఉండగా ఫలితాల సరళి చూస్తే 22 చోట్ల వై ఎస్ ఆర్ సి పి అభ్యర్థులు గెలుపొందగా కేవలం రెండు చోట్ల తే దే పా మరియు ఒకే ఒక్క చోట బాజాపా అభ్యర్థులు గెలుపొందడం జరిగింది. విశేషమేమంటే 25 సెగ్మెంట్లలో అభ్యర్థుల మెజారిటీ మొత్తం కన్నా వై ఎస్ ఆర్ సి పి తరపున గెలుపొందిన జె డ్ పి టి సి అభ్యర్థి అన్నవరపు ఎలిజబెత్ రాణి ఎక్కువ మెజారిటీ తో గెలుపొందడం జరిగిందడం విశేషం .

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: ఎమ్మెల్యే కరణం బలరాం



చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి వైద్యులను, సిబ్బంది ని ఆదేశించారు. చీరాల ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణమూర్తి,ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ లో డయాలసిస్ సెంటర్ ను పరిశీలించి, రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ల ను మరియు సిబ్బంది ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ,వైస్ చైర్మన్,జై సన్ బాబు మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు మరియు నాయకులు పాల్గొన్నారు.

## కరణం బలరాం కు జై కొట్టిన వాడరేవు మాజీ ఎంపిటిసి



చీరాల(ఒంగోలు)సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: చీరాల మండలం వాడరేవు మాజీ ఎంపిటిసి సువార్త మరియు వాడరేవు గ్రామానికి చెందిన 150 కుటుంబాలు శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి కి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కరణం వెంకటేష్ బాబు కి తమ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ,అక్కల శ్రీనివాసరెడ్డి,రాజ బాబు, తాతారావు,ధోనీ శ్రీను,డి రాము,దోసూరి రాము,ఎస్సీ కాలనీ ఆదాము,బంగారి ఓడరేవు గ్రామ నాయకులు,గ్రామ పెద్దలు, గ్రామ కాపులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటే కార్యక్రమానికి ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ శ్రీకారం

చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 20, ప్రజా పాలన ప్రతినిధి: కొత్తపే ట కుందేరు ఒడ్డున రోడ్ల ఇరుపక్కల మొక్కలు నాటే కార్యక్రమానికి ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ శ్రీకారం చుట్టారు. అంతేకాకుండా రోశయ్య కాలనీ రోడ్డు ఇరుపక్కల మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సనాతన్ జీవన్ ట్రస్ట్ సహకారం, మరియు కొత్తపేట పంచాయతీ సెక్రెటరీ గౌస్ , మరియు ఎంపీడీవో నేతాజీ, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు , చీరాల పట్టణ కోఆప్షన్ నెంబర్ షేక్ కబీర్ మరియు సీనియర్ ఆడిటర్ శ్రీమన్నారాయణ, సెయింట్ ఆన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ వేణుగోపాల రావు, ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ కొండయ్య, ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ ఎల్ శ్రీనివాస్ రావు, రవి కుమార్ , సాంబశివరావు, పాల్గొన్నారు.

## జీ.ఓ నెంబర్ 35 రద్దు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నందిగామ సెప్టెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి జీవో నెంబర్ 35 రద్దు చేయాలని కోరుతూఎయిడెడ్వి ద్యా సంస్థల్లో ఎదావిదిగా అడ్మిషన్లు కొనసాగించాలని స్థా నిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు కి వినతి పత్రం అందజేశారుసందర్భంగా ఎస్ఎఫ్ఐ నందిగామ మండల కార్యదర్శి గోపి నాయక్ మాట్లాడుతూ ఎయి డెడ్ విద్యాసంస్థలులో అడ్మిషన్లు ప్రక్రియ యధావి ధి గా కొనసాగించాలి. జి.ఓ నెంబర్ 35 రద్దు చేయాలని కోరుతూ. రాష్ట్ర మరియు కృష్ణాజిల్లా వ్యాప్తంగా వి ద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే తల్లిదండ్రు ల కు ఫీజులవాత విద్యార్థులకు పుస్తకాల మోత తప్ప డం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకంటే ఏ మా త్రం ఎక్కువ వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టప రమైన చర్యలు తప్పవని రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ పదేపదే హెచ్చరిస్తున్నా కొన్ని సంస్థలకు నోటీసులు జారీ చేస్తున్నా ఇవేమీ తమకు పట్టన ట్టు గా కొన్ని యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. కొన్ని యాజమాన్యాలు అయి తే గత ఏడాది కన్నా ఇప్పటికీ ఫీజులు రెట్టింపు చే శా యి. మరికొన్ని చోట్ల రెండు, మూడు రెట్లు కూడా పెం చుకున్నాయి. ఈ దోపిడీ ఎల్.కె.జి నుండి ఆరంభ మ వుతున్నది. ఎల్.కె.జి కి లక్షలాది రూపాయలు వసూ లు చేసే పాఠశాలలు పుట్టు కొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఆర్థిక స్తోమతలను అం చనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడి తాము సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రసీదులు ఇస్తున్నారు. ఈదోపిడీని భ రించలేక అడిగిన ఫీజులు కట్టలేక కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. గత ఏడాది కూడా ఈ పరిస్థితి ఉ ండడంతో కొందరు తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. నిర్దిష్టమైన ఆరో పణలతో ఏయే యాజమాన్యాలు ఎంతంత ఫీజులు వసూలు చేస్తున్నారో సమగ్ర వివరాలతో ఫిర్యాదులు కూడా ఎస్ఎస్ఐ చేసిన చర్యలు తీసుకోలేదు. అధిక ఫిజులు దోపిడీ పై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎ స్ఎఫ్ఐ) కోరుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నా యకులు కిరణ్, రాజేష్ ,మహేష్, విద్యార్థులు నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల సమస్యలను పరిష్కరించండి: సిపిఎం



కావలి సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ 36 వ వార్డు చెరువు కట్ట గిరిజన సంఘ ప్రజల సమస్యలను పరిష్కారించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పి. పెంచలయ్య కోరారు. సోమవారం స్పందన కార్యక్రమం సందర్భంగా గిరిజనులు ఆర్డిఓ శీనా నాయక్ కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా గిరిజనులు చెరువుకట్ట కాలనీల్లో నివాసముంటున్న ఇప్పటికి త్రాగునీటి సరఫరా, గట్టి ఇల్లు, రోడ్లు లేక పోవడం చూస్తుంటే ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు. ప్రభుత్వాలు మారిన గిరిజనుల తల రాతలు మారడం లేదని తెలిపారు. గిరిజనులకు, పేదలకు పెద్దపీట వేస్తామని ప్రభుత్వాలు ఒక పక్క ప్రచార ఆర్భాటాలు , మరొక పక్క గిజనుల సమస్యలు పరిష్కరించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు గిరిజనుల సమస్యలు పరిష్కరించకపోవడం సిగ్గు పడాల్సిన విషయం అని అన్నారు. ప్రభుత్వాలు లక్షల ఇళ్లు ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ గిరిజనులకు ఇల్లు లేక గగ్గోలు పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వం గిరిజనుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నివాసం ఉంటున్న గిరిజనులకు తాగునీటి సరఫరా తో పాటు స్థిరమైన ఇల్లు , రోడ్లు , డ్రైనేజీ వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై. కృష్ణ మోహన్, పెంచల నరసింహం స్థానికులు పి. సుబ్రహ్మణ్యం, పి. శ్యాం, సయ్యద్ మస్తానమ్మ, రాచగిరి అరుణ, సభ్య మనెమ్మ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వానికి రెండేళ్లల్లో రెట్టింపైన ప్రజాదరణ

### తెలుగుదేశం అధ్యాయం ముగిసిందనడానికి కుప్పం ఫలితమే నిదర్శనం

### పరిషత్ ఫలితాలతో మరోసారి చంద్రబాబు కంచుకోటలకు బీటలు: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధ్యాయం ముగిసిందనడానికి కుప్పం ఫలితాలే నిదర్శనమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో భాగంగా వాంబే కాలనీలోని ఏ బ్లాక్ లో డివిజన్ కోఆర్డినేటర్ బెవర నారాయణతో కలిసి ఆయన పర్యటించారు, ప్రజా సమస్యలపై ఆరా తీశారు. కాలువలన్నీ చెత్తాచెదారంతో పూడుకు పోవడంపై శాసనసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీ పొంగిపొర్లుతున్నా అధికారులకు కనీసం చీమకుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. తక్షణమే కాలువలలలో చెత్తను తొలగించి.. మురుగు పారేలాగా చూడాలన్నారు. ప్రజలు చెత్తను పడవేసేందుకు ఎక్కడికక్కడ డంపర్ బిన్ లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పగిలిన పైపు లైన్లకు మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు. ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు ఉన్నట్లయితే వాటిని తొలగించాలన్నారు. ఒరిగిన విద్యుత్ స్తంభాల తొలగించడం, కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయడం వంటి పనులను తక్షణం చేపట్టాలన్నారు. అవసరమైన చోట మురుగు కాల్వలపై సిమెంట్ బిల్లలను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. అనంతరం పరిషత్ ఫలితాలలో వైఎస్సార్ సీపీ ఘన విజయాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. చంద్రబాబు ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసిన చివరకు ప్రజాస్వామ్యమే గెలిచిందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు గారు అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకే ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఇప్పటివరకు జరిగిన ప్రతి ఎన్నికలోనూ 90 శాతానికిపైగా సీట్లతో ప్రజలు వైఎస్సార్ సీపీని ఆదరించారని వెల్లడించారు. నిన్న వెలువడిన ఫలితాలతో ప్రజలు మరొక్కసారి రావాలి జగన్ – కావాలి జగన్ అని బలంగా కోరుకుంటున్నట్లు స్పష్టమైందన్నారు. పరిషత్ ఎన్నికల ఫలితాలతో రాష్ట్రంలో మరోసారి టీడీపీ కంచుకోటలకు బీటలు పడ్డాయని కుప్పంలో వెలువడిన ఫలితాలే ఇందుకు నిదర్శనమని మల్లాది విష్ణు అన్నారు. ప్రజాతీర్పును ముందుగా గ్రహించే స్థానిక సంస్థల ఎన్నికలకు గడువు ముగిసినా.. గెలవలేమని గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఎన్నికలు పెట్టకుండా పారిపోయారన్నారు. రాష్ట్రంలో పొత్తులేకుండా ఇప్పటివరకు చంద్రబాబు గెలిచిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. గెలుపైనా, ఓటమైనా ఒంటరిగా పోటీ చేయగల సత్తా ఉన్న ఏకైక నాయకులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కితాబిచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం ముగిసిన అధ్యాయమని ఇకనైనా పిచ్చి మాటలు మానుకోవాలని ఆ పార్టీ నాయకులకు సూచించారు. ప్రజా తీర్పును గౌరవించి చంద్రబాబు, ఆయన అనుచర గణం కుట్ర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బత్తుల దుర్గారావు, రాజా, నాని, గోపి, సుభానీ, ఇస్మాయిల్, కిరణ్, దుర్గాప్రసాద్, కుమారి, వీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీటీసీగా బాధ్యతలు చేపట్టనున్న శ్రీనివాస్



ఏలూరు, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ గోదావరి జిల్లా లోని యలమంచిలి మండలం నుండీ వై ఎస్ ఆర్ సి పి జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసి జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని. చేపట్టనున్న శ్రీనివాస్ 13,496ఓట్ల ఆధిక్యత తో విజయం సాధించారు. యలమంచిలి మండలం నుంచి మూడవ జడ్పీ చైర్మన్ గా ప్రాతినిధ్యం వహించనున్నారు ఇప్పటివరకు యలమంచిలి నుంచి జడ్పీ చైర్మన్ గా దొడ్డిపట్ల వాస్తవ్యులు మాజీ ఎంపీ చేగొండి వెంకట హరరామ జోగయ్య జడ్పీ చైర్మన్ గా పనిచేశారు. అలాగే ఊటాడ గ్రామానికి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన కొక్కిరిగడ్డ జయరాజు జెడ్పీ చైర్మన్ గా పని చేశారు. కాగా పెనుమంట్ర మండలం పొలమూరు శివారు నాగళ్లదిబ్బ కు చెందిన కవురు శ్రీనివాస్ జడ్పీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించ బోతున్నారు. కౌరు సర్వారావు – సత్యవతి దంపతులకు ఏకైక సంతానం గా జన్మించిన కవురు శ్రీనివాస్ ఇంటర్మీడియట్ చదివి నవుడూరు గ్రామంలోని రాజు ఆసుపత్రిలో కాంపౌండర్ గా సాధారణ జీవితం ప్రారంభించారు. రాజకీయాల్లో ఆసక్తి కలిగిన శ్రీనివాస్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు ఆకర్షితుడై ఆయన అడుగుజాడల్లో నడుస్తూ యువజన కాంగ్రెస్ నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన మరణానంతరం రాజన్న తనయుడు వైయస్ ఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీలో చేరి క్రియాశీలక రాజకీయ నాయకుడిగా చురుగ్గా పనిచేశారు. ఇదే సమయంలో లో జరిగిన ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో వీరవాసరం మండలం ఉత్తరపాలెం నుంచి ఎంపీటీసీ గా పోటీ చేసి విజయం సాధించడంతో వీరవాసరం మండల పరిషత్ అధ్యక్ష పదవి శ్రీనివాసుని వరించింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడిగా మెలిగారు. దీంతో శ్రీనివాసు ఆచంట నియోజకవర్గం ఇన్చార్జిగా రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ బిసి సమన్వయకర్తగా 2019 అసెంబ్లీ ఎన్నికల్లో నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. 2019 సెప్టెంబర్ 2వ తేదీన పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టారు. బహుజన కులాల వారు వెన్నెముక లాంటి వారని సీఎం జగన్మోహన్ రెడ్డి గుర్తించి శ్రీనివాస్ ని జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎంపిక చేశారు...

## వసతి గృహంలో ఆట, పాట, మాట మంతి



చీరాల(ఒంగోలు)సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ఎయిమ్ ఫర్ సేవ , జీవీకేసీ విద్యార్థుల వసతి గృహంలో ఆట, పాట, మాట మంతి కార్యక్రమము నిర్వహించారు. ప్రతి ఆదివారం సాయంత్రం విద్యార్థుల తో, వారిలో ఉత్సాహం నింపేదానికి,చైతన్యపరిచేందుకు, ఈ కార్యక్రమ నిర్వహణకు అవకాశం ఇచ్చిన స్వామి దయానంద సరస్వతీ స్వామిజీ వారి శిష్యులు, మరియు సంస్థ నిర్వాహకులు స్థైర్యానంద స్వామిజీకి పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలియజేశారు . విద్యార్థుల కు మన ప్రయాణం స్వల్పం అనే అంశంపై వారికి కోపం, ద్వేషం, అసంకల్పితం సంభాషణల కు దూరంగా ఉండి భగవంతుడు ఈ భూమి మీద మనకు యిచ్చిన ఈ స్వల్ప ప్రయాణం చదువు, సమాజ సేవ, భగవానుని సేవకు అంకితము అవ్వాలని, ఈ వసతి గృహంలో ఉన్నంత కాలం మాత్రమే కాకుండా ఎల్లవేళలా మాధవ సేవను మరువ వద్దని వివరించారు. సంఘ సభ్యురాలు డా . సుస్మిత జన్మదినం సందర్భంగా వారు స్వీట్స్, అల్పాహారం ఏర్పాటు చేశారు . విద్యార్థులు డా . సుస్మిత కు జన్మదిన శుభాకాంక్షలు సంకీర్తన ద్వారా విద్యార్థుల చే పాటలు పాడించి తెలిపారు . కోవిడ్–19 నిబంధనలు పాటిస్తూ కార్యక్రమము నిర్వహించారు. కోవిడ్ వల్ల వసతిగృహం లో విద్యార్థులు లేనందున ఆట పాటమాటా మంతి కార్యక్రమము 16 నెలలు తరువాత నిర్వహించబడినది. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, సభ్యులు శ్రీనివాసరావు,వెంకట సాయి స్నేహ మల్లిక, ప్రేరక్ లక్ష్మీ, సుబ్రహ్మణ్యం ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ లో విజయవంతముగా ముగిసిన ఇ-సెట్ పరీక్షలు



చీరాల(ఒంగోలు)సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: చీరాలసెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి లో , స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యములో, జె.యన్.టి.యు అనంత పురం వారు నిర్వహించుచున్న ఇ–సెట్ పరీక్షలు, ఆన్ లైన్ పద్ధతిలో విజయవంతముగా ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, కళాశాల ప్రధాన అధ్యాపకులు డా. మొయిద వేణు గోపాలరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి 2001లో స్థాపించబడినది. జె.యన్.టి.యు కాకినాడ యూనివర్సిటీకి అనుబంధముగా ఉంటూ నాక్ వారిచే రెండు పర్యాయములు 'ఎ' గ్రేడు గుర్తింపు , యన్.బి.ఎ వారిచే 3 మూడు పర్యాయములు గుర్తింపు, యు.జి.సి. వారి గుర్తింపు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ వారిచే శాశ్విత గుర్తింపు, కలిగి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారిచే సిమెన్స్ నైపుణ్యాభివృద్ధి కేంద్రముగా ఎంపిక కాబడినది. ఉదయం 133 మంది అభ్యర్థులకు గాను 131 మంది అభ్యర్థులు, సాయంత్రం 208 మంది అభ్యర్థులకు గాను 202 మంది హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జె.యన్.టి.యు అనంతపురం వారిచే నియమించబడిన యన్. లక్ష్మి నారాయణ పరిశీలకులుగా వ్యవహరించారు.

## అల్వాల ఎంపీటీసీ గా బి.లలితమ్మ



గోనెగండ్ల సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: అల్వాల గ్రామానికి చెందిన బి.లలితమ్మ గోనెగండ్ల వైస్సార్ సీపీ జడ్పీటీసీ విజేత 16249 మెజారిటీ.. అలాగే ఆర్.వెంకట రామిరెడ్డి తమ సమీప అభ్యర్థిపై 1100పై మెజార్టీతో గెలుపొందారు.. అల్వాల సంబరాలు చేసుకున్న వైసీపీ నాయకులు.. అల్వాల గ్రామానికి చెందిన ఆర్.వెంకటరామి రెడ్డి గారు మరియు గ్రామ ఎంపీటీసీ గాను అదే గ్రామానికి చెందిన బి. లలితమ్మ మండల జడ్పీటీసీ గాను వైస్సార్ సీపీ తరుపున పోటీ చేసి ఇద్దరు ఘన విజయం సాధించడంలో అల్వాల గ్రామంలో సంబరాలు మిన్నంటాయి... ఈ కార్యక్రమంలో వైస్సార్ సిపి సీనియర్ నాయకులు ఆర్. ప్రమోద్ కుమార్ రెడ్డి,గిడ్డయ్య,నరసప్ప, రాముడు,నారాయణ రెడ్డి,కర్రెన్న,శిఖామని,భతకన్న ,అశోక్ మొదలగు వారు పాల్గొన్నారు

# సీఎం జగన్ వైపు కన్నెత్తి చూసినా,పన్నెత్తి మాట్లాడినా టీడీపీ వారి తాట తీస్తాం: ఎమ్మెల్యే జోగి రమేష్

పెడన సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: ఒక అడుగు ముందుకు వేస్తే తాటి మట్టలతో కొట్టడానికి సిద్ధంగా ఉన్నాం ఇది ఆరంభం మాత్రమే. పక్క రాష్ట్రం పారిపోయి దాక్కుని, అక్కడి గణేష్ నిమజ్జనం,ఇక్కడి తెలుగుదేశం పార్టీ నిమజ్జనం వీక్షిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు అని పెడన ఎమ్మెల్యే శ్రీ జోగి రమేష్ అన్నారు .ధీరుడు ,వీరుడు, ధీశాలి మరియు మనసున్నరాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద అసభ్యకరంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు మరియు ఆయన వెనకుండి ఈ వ్యాఖ్యలు చేయించిన టీడీపీ అధినేత చంద్రబాబు గారు క్షమాపణ చెప్పే వరకూ తాము విడిచిపెట్టమని, వారిని ఉపేక్షించబోమని పెడన ఎమ్మెల్యే శ్రీ జోగి రమేష్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.– నిన్న వెలువడిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీని రాష్ట్ర ప్రజలు బంగాళాఖాతంలో నిమజ్జనం చేయనున్నారు అని ముందే ఊహించి, ప్రజల దృష్టిని మరల్చేందుకే ప్రతిపక్ష నేత చంద్రబాబు వికృత రాజకీయానికి తెర తీశారని ఎమ్మెల్యే శ్రీ జోగి రమేష్ గారు విమర్శించారు.ఓటమి భయంతోనే గంజాయి దొంగ అయ్యన్నపాత్రుడితో సీఎం వైఎస్ జగన్‌ను అసభ్యంగా తిట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉండవల్లిలోని అక్రమ నివాసంలో ఉంటూ చంద్రబాబు పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు.ఏమి పీకుతారు అంటూ సభ్య సమాజం అసహ్యించుకునేలా దుర్భాషలాడిన టీడీపీ నేతల కోరలు పీకి, నడ్డి విరిచి నిన్నటి ఎన్నికల ఫలితాల ద్వారా ప్రజలు పక్కన పడేశారని శ్రీ జోగి రమేష్ వ్యాఖ్యానించారు.చింతకాయల అయ్యన్నపాత్రుడుతో మా నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ గారిని నోటికొచ్చినట్లు తిట్టిస్తావా చంద్రబాబు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు వచ్చిన నా మీద, వైసీపీ శ్రేణులు మీద నీ కిరాయి మూకతో దాడి చేయిస్తావా...?మా నాయకుడు మాకు మంచి సంస్కృతి నేర్పారు కనుకనే మేం సహనంతో శాంతిని కలిగి ఉన్నాం.– అందుకే మీరు స్వేచ్ఛగా తిరగగలుగుతున్నారు... దీన్ని మా చేతగానితనంగా భావిస్తే అతి త్వరలోనే తగిన ప్రతిఫలం అనుభవిస్తారు.– ఇప్పటికైనా దీనికి బాధ్యత వహించి చంద్రబాబు క్షమాపణ చెబితే మంచిది.టీడీపీ అంటే తెలుగు తాలిబన్ల పార్టీ అనే నేను గతంలో పేర్కొన్న మాటను, అయ్యన్నపాత్రుడు ఆయన వెనుక ఉన్న వాళ్ళ నాయకుడు చంద్రబాబు మరోసారి నిరూపించారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్ల ,చంద్రబాబు ఆశీస్సులతో, అయ్యన్నపాత్రుడు కొడుకు చింతకాయల విజయ్ విశాఖ మన్యాన్ని గుప్పిట్లో పెట్టుకుని అడ్డూ అదుపు లేకుండా ఖనిజ వనరుల్ని కొల్లగొట్టినట్లు మైనింగ్ విజిలెన్స్ నిర్వహించిన విచారణలో ఈ ఏడాది జులై నెలలోనే స్పష్టమైంది.ఈ నేపథ్యంలో అక్రమ మైనింగ్ కేసు బలపడటంతో తన కొడుకు చింతకాయల విజయ్ త్వరలో జైలుకు వెళ్లబోతున్నాడని, చంద్రబాబు పేరు కూడా బహిర్గతం కానుంది అని తెలిసే అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రి



జగన్ గారిని తీవ్రంగా దూషించడం వాస్తవం కాదా..?త్వరలో అయ్యన్నపాత్రుడు కొడుకు చింతకాయల విజయ్ జైలుకు వెళ్ళగానే "అదిగో నాపై ఈ ప్రభుత్వం కక్ష కట్టింది " అని మరో సరికొత్త డ్రామా ఆడే ఉద్దేశంతోనే ముందస్తుగా ముఖ్యమంత్రి జగన్ గారి పై అయ్యన్నపాత్రుడు సభ్యసమాజం తలదించుకునేలా నీచమైన భాష వాడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడని ,దీని వెనుక సూత్రధారి చంద్రబాబు అని శ్రీ జోగి రమేష్ గారు వెల్లడించారు.



## ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీటీసీ, జడ్పిటిసిసభ్యులు

నందిగామ సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: మండ ల పరిషత్ ఎన్నికల్లో గెలుపొందిన ఎంపీటీసీ , జెడ్పీటీ సీ సభ్యులు శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగు చ్ఛాలు అందజేసి ,తమకు టికెట్ కేటాయించి గెలు పునకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపి సత్క రించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పనితీరు కు మండల పరిషత్ ఎన్నికల ఫలితాలే ప్రజలు ఇచ్చి న తీర్పని తెలిపారు ,అభివృద్ధి –సంక్షేమం రెండు క ళ్ళుగా పనిచేస్తూ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు ప్ర జల నుంచి అపూర్వ స్పందన లభించిందని తెలిపా రు.మండల పరిషత్ ఎన్నికల్లో గెలుపొందిన ఎంపీటీ సీ, జడ్పిటిసి సభ్యులు బాధ్యతతో పని చేస్తూ ప్రభు త్వానికి– ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు పా ల్గొన్నారు.

## జరిమానాలు కట్టలేక లబోదిబోమంటున్న వాహన దారులు



కావలి సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి నమస్కార్ హొటల్ వరకు వాహనాలను నిలుపడానికి స్థలాలు లేక పని నిమిత్తం వాహనం నిలిపి వచ్చేసరికి పోలీస్ అధికారులు వేసిన జరిమానాలు కట్టలేక లబోదిబో మంటున్నారని స్వచ్ఛంద సంస్థల నాయకులు ఆరోపించారు. సోమవారం గ్రీవిన్స్ డే సందర్భంగా ఆర్డిఓ శీనా నాయకే కు వినతిపత్రం అందజేశారు. విద్యుత్ అంతరాయం జరుగుతోందని అంతేకాకుండా షార్ట్ సర్క్యూట్ వలన ఆస్థి నష్టం , ప్రమాదాలు జరుగుతున్నాయని పరిశీలించాలని కోరారు. జనతాపేట 31వ వార్డులో 3 సంవత్సరాల క్రితం పైప్ లైన్ పగిలి నీటి సరఫరా ఆగిపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ,ఎన్ని పర్యాయాలు మున్సిపల్ అధికారుల దృష్టి కి తీసుకొని వెళ్లిన న్యాయం జరగలేదని పైప్ లైన్ బాగుచేసి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు ఖాదర్ బాషా ,ప్రధాన కార్యదర్శి మొఘల్ సలీంబేగ్ ,ఉమెన్స్ ఫోర్స్ అధ్యక్షురాలు శారద ,విద్యావతి ,సర్దార్ కిర్మాని ,ప్రభావతి ,అబ్దుల్ అలీం ,కరిముల్లా ,ఘనీబాషా ,చెన్నా వెంకటరామయ్య ,సోమిశెట్టి బ్రహ్మయ్య ,అమీర్ ,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రెండు ఎంపీటీసీలు కైవసం



కావలి సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :కావలి నియోజకవరం ,అల్లూరు మండలంలోని పురిణి ఎంపిటిసిగా దిలీప్ , గద్దగుంట ఎంపిటిసి చెంచయ్య గెలుపొందారు.ఆదివారం మాజీ ఎమ్మెల్యే , కావలి టీడీపీ ఇంచార్జ్ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నివాసంలో ,ఆనంతరాజు కృష్ణంరాజు అధ్యర్యాన వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో వేంకటపల్లి శేఖర్ రెడ్డి ,తలారి వెంకయ్య ,లేబురి వెంకటకృష్ణ రెడ్డి ,హరి ,మిరియాల వేంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## ఆత్మలింగం ఆలయానికి శ్రీకారం



కారంపూడి, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలోని శ్రీ సత్య సాయి బాబా దేవాలయంలో అవంంావతి తాళ్లాయపాలెం శైవ క్షేత్రం లో ఆత్మలింగ ఆలయ గర్భాలయంలో 1116 కేజీల తో పాదరస కొలను దానిలో లో 2500 బీజాక్షరముల తో కూడిన మహారుద్ర యంత్రము లిఖితమై యుండును కొలను మధ్యలో ద్వాదశ రేకుల స్పటిక కమలములో దివ్య ప్రకాశంతో కూడియున్న ఆత్మ లింగేశ్వర స్వామి స్థాపన జరుగును ప్రతిష్ట విగ్రహాలు 132 ఇది రాష్ట్రంలో లో ఎక్కడా లేని విధంగా పెద్ద దేవాలయం నిర్మిస్తున్న సందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ భాగస్వాములు కావాలని పిలుపుతో ప్రచారం నిమిత్తం కారంపూడి పట్టణానికి విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో శివ స్వామి ప్రవచన కార్యక్రమం ఆర్యవైశ్య వీధి లో గల సత్యసాయి సేవా సదన్ వారి కల్యాణ మండపంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మంగళ వాయిద్య ములతో మహిళలు కోలాట ప్రదర్శనతో కారంపూడి మండలం లోని ధార్మిక సంఘాలు ప్రజలందరూ పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడ ను వెంటనే అరెస్టు చేయాలి: కాల్వ రవి



నరసరావుపేట, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: దళిత మంత్రులను, ఎమ్మెల్యేలను ,ముఖ్యమంత్రిని అవమానపరిచే విధంగా గా మాట్లాడిన తెలుగుదేశం నాయకులు అయ్యన్నపాత్రుడు ను వెంటనే అరెస్ట్ చేయాలని కాల్వ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం క్రిస్టియన్ పాలెం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.



అనంతరం పట్టణం లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాల్వ రవి మాట్లాడుతూ దళితుల పట్ల చంద్రబాబు నాయుడు కి చిత్త శుద్ధి ఉంటే దళితులని లందరు సిగ్గుతో తలా దించుకొనే విధంగా మహిళ అని కూడా చూడకుండా ఒక దళిత మహిళ హొమ్ మంత్రిని మహిళ లోకం అంత సిగ్గుతో తలదించుకునే విధంగా మాట్లాడిన అయ్యన్న పాత్రుడుని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసి బహిరంగంగా దళితులకు మహిళలకు మరియు హొంమంత్రి ఐనటువంటి మేక తోటి సూచరిత కి అయ్యన్నపాత్రుడు చేత క్షమాపణ చెప్పించి తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అన్నారు. దళితులపైన , మహిళలపైన నీకు గౌరవం ఉందొ లేదో నిరూపించుకోవాలి అని కాల్వ రవి డిమాండ్ చేశారు. అలా చేయకుంటే తెలుగుదేశం పార్టీని దళితులు అందరం కలిసి అన్ని దళిత సంఘాలు కలిపుకుని తెలుగుదేశం పార్టీని తెలుగుదేశం నాయకులని ఏ ఒక్కరిని కూడా దళిత వాడల్లో తిరగనివ్వమని హెచ్చరించారు. మనది ప్రజా సౌమ్యదేశం అని ఈ రాష్ట్రం లో ప్రజలంతా కలిసి జగన్ మోహన్ రెడ్డి కి ముఖ్యమంత్రి పదవిని బహుమతీగ ఇచ్చారని 151మంది ఎమ్మెల్యే లను గెలిపించి ప్రభుత్వన్నీ ఏర్పాటు చేసే హక్కుని ప్రజలు ఇచ్చారు దాన్ని తప్పుపట్టడానికి మీరు ఎవరు... గతంలో చంద్రబాబు నాయుడు దళితులను ఆగౌరపరచిన0దుకు నిన్ను ని కార్యకర్తలను చిత్తు చిత్తుగా ఓడించారు ఇ ప్పుడు మళ్ళీ అదే తప్పు మీరు మీ పార్టీ కార్యకర్తలు చేస్తున్నారు ఈ సారి 23మంది ఎమ్మెల్యేలు కాదు కదా ఒకరూకుడా గెలవరని గెలవకుండా నిన్ను నీ పార్టీని దళితులందరం కలిసి భూస్థాపితం చేస్తామని కాల్వ రవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ఎమ్మార్పీఎస్ మహిళల అధ్యషురాలు రిషిత, వైసిపి నాయకులు కందుల ఏజ్రా,తలరి నాని , పిల్లి మేరీ,కోర్నిపతి బెన్నీ బాబు,మంద సురేష్,ధవళ దేవదానం,కుప్పలు పౌల్ తదితరులు పాల్గొన్నారు...

## అయ్యన్నపాత్రుడు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి: మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్



నరసరావుపేట, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట డిఎస్పీ ని మాల మహానాడు కమిటీ కలిసి తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు పై ఎస్సీ ఎస్టీ కేసుతో పాటు పలు కేసులు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు .ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన నకరికల్లు మండలం కండ్లకుంట గ్రామంలో జరిగిన డాక్టర్ కోడెల శివప్రసాద్ వర్ధంతి సభను పురస్కరించుకుని మాట్లాడుతూ దళిత హొం మంత్రి శ్రీమతి మేకతోటి సుచరిత ""సిగ్గు లజ్జా ఉందా"" ఆమెను అంటూ ఆమె పేరును సుచరితా కు బదులుగా సుచిత్ర అంటూ అవహేళనగా మాట్లాడి దళిత మనోభావాలను దెబ్బ తీయడమే కాక ,రక్షకభటుల పై పోలీసు వ్యవస్థను ఎస్పీ లను నాకొడుకులు అంటూ సంబోధించడం, క్రైస్తవ పాస్టర్లను కించపరిచే విధంగా మాట్లాడడం అతను కుల అహంకారానికి నిదర్శనమని వెంటనే పార్టీ అధినేత చంద్రబాబు అయ్య న్నపాత్రుడు ని పార్టీ నుండి భర్త రఫ్ చేయాలని అలాగ్టె డిజిపి స్పందించి అతనిపై కఠినమైన శిక్షలు పడేలా కేసులు నమోదు చ్టెయాలని లేనిపక్షంలో అయ్యన్నపాత్రుడు ని అరెస్ట్ చేసేంతవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ...డిఎస్పి ని కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి రాయపూడి కోటి స్వామి నర్సారావుపేట నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు వుస్తెల జయరావు, గోదా నీలంబ్రం ,బూదాటి స0సొను, యేసు పాదం, టీ ప్రసాద్, జయచంద్ర, వెంకట సాగర్ తదితరులు పాల్గున్నారు.

## సంక్షేమ పథకాలే వైసీపీ ఘన విజయం సాధించింది: రామిరెడ్డి



కావలి సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :ముఖ్యమ:ంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల ,కార్యకర్తల కృషి వల్లే ఇంతటి ఘన విజయం సాధించదని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో 4 జెడ్పిటిసి లు ,అత్యధిక ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 98 శాతం జడ్పిటిసి ,ఎంపిటిసి స్థానాలు కైవసం చేసుకున్నామని అన్నారు.ఫలితాలు రాకుండా టిడిపి ఎన్ని అడ్డంకులు వేసిన ప్రజలు వైసీపీకే పట్టం కట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మన్నేమాల సుకుమార్ రెడ్డి ,ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్ ,పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి , జడ్పీటీసీ జంపాని రాఘవులు ,తాళ్లూరి ప్రసాద్ నాయుడు ,మద్దెబోయిన వీరరాఘవులు ,స్వరూప రాణి ,ఎంపీటీసీ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజయం సాధించిన అభ్యర్థులకు ఎమ్మెల్యే అభినందనలు



ఏలూరు, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: దెందులూరు నియోజకవర్గం శాసనసభ్యులు కొఠారు అబ్బాయి చౌదరి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నిన్న జరిగిన జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల కౌంటింగ్ రిజల్ట్ దెందులూరు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో భారీ మెజార్టీతో విజయం అందుకున్న అభ్యర్థులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు విజయం అందించిన మా నియోజకవర్గ ప్రజలను కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు మరీ అంత కష్టపడి రాష్ట్రములోని దెందులూరు నియోజకవర్గం మోడల్ నియోజకవర్గంగా అన్ని సంక్షేమ పథకాలతో దెందులూరు నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందు ఉంటుందని ఇంతటి గొప్ప విజయం అందించిన నాలుగు మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఉప సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు సొసైటీ చైర్మన్ వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లకు కు అక్కా చెల్లెమ్మలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## ఎన్నికల ధృవపత్రాలు అందుకొన్న జడ్పీటీసీలు



చీరాల(ఒంగోలు) :సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: చీరాల నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యములో, చీరాలలో గెలుపొందిన జడ్పీటీసీ లు, ఆకురాతిపద్మిని, బండ్ల తిరుమలదేవి లు ఒంగోలు లోని, జిల్లా పరిషత్ కార్యాలయానికి వైసీపీ నేతలతో కలిసి ర్యాలీ గా వెళ్లారు.అఖండ విజయం సాధించిన చీరాల, వేటపాలెం మండలాల జెడ్పీటీసీలు ఆకురాతి పద్మిని, బండ్లతిరుమలాదేవి లను, జిల్లాపరిషత్ సీఈఓ, డి.దేవానందరెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం సీఈఓ దేవానందరెడ్డి, ఆమంచి కృష్ణమోహన్‌తో కలిసి, ఆమంచి చేతులమీదుగా, ఇద్దరు జడ్పీటీసీ లకు, అధికారికంగా ఎన్నికల ధృవపత్రాలని అందజేశారు. ఈకార్యక్రమ ములో ఆమంచితోపాటు ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రెగొరీ , చీరాల రూరల్ వైస్సార్సీపీ కన్వీనర్ మేడిబోయిన బలరాం రెడ్డి , మాజీ సర్పంచ్ లు గంజి వెంకటేశ్వర్లు , పాలపర్తి నాగేశ్వరరావు, గుమ్మడి సుశీల, గుత్తి సదాశివరావు, దేవరపల్లి దిలీప్ పాల్గొన్నారు.

## స్కామ్ పథకం కింద సి హెచ్ సి గ్రూప్ సభ్యులకు 40 శాతం సబ్సిడీతో ట్రాక్టర్

గోనెగండ్ల సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: సోమవారం నాడు గోనెగండ్ల మండల పరిధిలోని హెచ్. కైరవాడి గ్రామంలోని రెండవ రైతు భరోసా కేంద్రం నందు స్మామ్ పథకం కింద సి హెచ్ సి గ్రూప్ సభ్యులకు 40 శాతం సబ్సిడీతో ట్రాక్టర్ అందజేసినట్లు మండల వ్యవసాయ అధికారి రాజా కిషోర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఎక్కువగా సన్న, చిన్న కారు రైతులు ఉండడంతో వారు వ్యవసాయ పరికరాలను,యంత్రాలను కొనుగోలు చేయలేక పోతున్నారని, అలాంటి రైతుల కోసం ప్రభుత్వం సి హెచ్ సి గ్రూపులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ గ్రూప్ సభ్యులకు ప్రభుత్వం 40% సబ్సిడీతో యంత్రాలను అందజేస్తుందని తెలిపారు.ఈ యంత్రాలను రైతులకు తక్కువ ధరకే అద్దెకు ఇవ్వడం జరుగుతుందని,కేంద్రాలకు ఫోన్ చేస్తే పొలం వద్దకు యంత్రాన్ని చేరుస్తున్నారని తెలిపారు. కాబట్టి చిన్న,సన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




నరసరావుపేట, సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను నిలుపుదల చేయడం అన్యాయమని వాటిని వెంటనే పునరుద్ధరించాలని పల్నాడు భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం సి ఐ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అవ్వారు ప్రసాదరావు, సిలార్ మసూద్ లు డిమాండ్ చేశారు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సోమవారం నరసరావుపేట గాంధీ పార్క్ వద్ద నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు. భవన నిర్మాణ కార్మికుల ప్రదర్శన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ వెంటనే సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని,భవన నిర్మాణ బిల్డర్లు, ప్రభుత్వ కాంట్రాక్టర్ల వద్ద నుంచి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కు జమ కావలసిన సెస్సు సక్రమంగా వసూలు చేసి సంక్షేమ బోర్డు లో జమ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా సంక్షేమ బోర్డు లో ఉన్న 450 కోట్ల నిధులను ప్రభుత్వం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు తరలించి. భవన నిర్మాణ కార్మికుల నోర్లు కొట్టి వారి కుటుంబాలను విధులు పాలు చేసిందని, భవన నిర్మాణ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని, రాష్ట్రవ్యాప్తంగా ఇరవై వేల మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే కుండా భవన నిర్మాణ కార్మికుల డబ్బులను మిగులు నిధులు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడం విడ్డూరమన్నారు. కరోనా కష్టకాలంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నుంచి ఆరు వేల వరకు భవన నిర్మాణ కార్మికులకు ఆర్థిక సహాయం చేసిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తంచేశారు, రాష్ట్రంలో కృత్రిమ ఇసుక కొరత ను సృష్టించిన జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు ఇసుక పేరుతో వేల కోట్ల రూపాయలను ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు, ప్రభుత్వ సహజ సంపదను ప్రజల రక్తం పీలుస్తూ ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేస్తున్నదని, ఇసుక సిమెంటు ధరలు విపరీతంగా పెరగడం వల్ల చిన్న మధ్యతరహా ప్రజానీకం ఇండ్లు నిర్మించుకో లేకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులకు ఎక్కువ మందికి పనులు లేక రోడ్ల పాలు అవుతున్నారని దుయ్యబట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమస్యలు పరిష్కారం కొరకు ధర్నా అనంతరం కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి డి శివ కుమారి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంగలకుదురు ఆంజనేయులు, సహాయ కార్యదర్శి కాసు కోటిరెడ్డి, కొమ్ముల సురేష్, రొంపిచర్ల పురుషోత్తం, వెంకటప్పయ్య, తిరుమల చారి, భువనగిరి వెంకటేశ్వరరావు, చట్టు రవి, బత్తుల బాలకోటయ్య, పఠాన్ మస్తాన్ వలి లు నాయకత్వం వహించారు ఈ కార్యక్రమానికి కౌలు రైతు సంఘం గుంటూరు పశ్చిమ జిల్లా కార్యదర్శి కామినేని రామారావు, సమైక్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యస్ కె. జిలాని మాలిక్ మద్దతు తెలియజేశారు.

# హెరాయిన్ కన్సైన్మెంట్ తో 'బెజవాడ'కు సంబంధం లేదు!: నగర పోలీస్ కమిషనర్

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : సంచలనం రేపిన లిఅఫ్ఘానిస్తాన్ టూ గుజరాత్.. వయా విజయవాడలి కథనాలపై నగర పోలీస్ కమిషనర్ బత్తిన శ్రీనివాసులు స్పందించారు. గుజరాత్ రాష్ట్రంలో ముంద్రా పోర్టులో పట్టుబడిన హెరాయిన్ కన్సైన్మెంట్ తో విజయవాడ నగరానికి సంబంధం వున్నట్లుగా వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆయన పేర్కొన్నారు. ఆఫ్ఘనిస్తాన్ నుంచి దిగుమతి చేసుకున్న మాదకద్రవ్యాలను నగరానికి తీసుకొచ్చి, ఇక్కడి నుంచి దక్షిణాది రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లుగా వార్తా కథనాలు వెలువడటంతో.. సదరు అంశంపై దర్యాప్తు చేపట్టామని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సీపీ తెలిపారు. చైన్నైలో స్థిరపడిన మాచవరం సుధాకర్ అనే వ్యక్తి తన భార్య గోవిందరాజు దుర్గా పూర్ణ వైశాలి పేరుతో అంతర్జాతీయ ఎగుమతి, దిగుమతులకు సంబంధించి డీజీఎఫ్టీ నుంచి లైసెన్స్ పొందారు. అయితే, వైశాలి తల్లి గోవిందరాజు తారకకు చెందిన విజయవాడలోని ఇంటి చిరునామా (ఇంటి నెం: 23-14-16, గడియారం వారి వీధి, సత్యనారాయణపురం)తో సదరు లైసెన్స్ తీసుకున్నారు. హెరాయిన్ కన్సైన్మెంట్ సంస్థ అడ్రసు విజయవాడ నగరానికి చెందినది కావడం తప్ప, మిగిలిన విషయాలన్నీ వాస్తవం కాదని, సుధాకర్-వైశాలి దంపతులు చాలా ఏళ్ల క్రితమే చైన్నైలో స్థిరపడ్డారని సీపీ తెలిపారు. టాల్కమ్ పౌడర్ పేరుతో దిగుమతి అయిన హెరాయిన్ విజయవాడ నగరానికి తరలింపబడేదంటూ వెలువడిన వార్తలు నిజం కాదని ఆయన పేర్కొన్నారు. పట్టుబడ్డ హెరాయిన్ కన్సైన్మెంట్ ఢిల్లీకి బుక్ చేయబడిందని వివరించారు. ఫారిన్ ట్రేడ్ లైసెన్స్ కోసం వినియోగించుకున్న ఇంటి చిరునామా తప్ప, అఫ్ఘనిస్తాన్ నుంచి దిగుమతి అయిన మాదకద్రవ్యాలతో విజయవాడ నగరానికి ఏ విధమైన సంబంధం లేదని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు సీపీ బత్తిన ప్రకటించారు. అయినప్పటికీ సంచలనం రేకెత్తించిన ఈ అంశంపై తదుపరి విచారణ కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.

# శాంతి కోసం...!

'అదో మహా విషాదం. అక్కడి దశ్యాలూ, వాసనలూ, భీకర విధ్వంసం, కరిగి మెలికలు తిరిగిపోయిన ఆ భారీ భవంతుల అస్థిపంజరాలూ, ఆ శిథిలాలూ, కాలిపోయిన మతదేహాల కమురు వాసనా... ఆ దశ్యాలు నన్ను విచలితున్ని చేశాయి' అంటూ... అమెరికాలో 2001, సెప్టెంబరు 11న జరిగిన దారుణ ఘటన గురించి జాన్ పెర్కిన్స్ 'ఒక దళారీ పశ్చాత్తాపం' పుస్తకంలో చెబుతాడు. అమెరికా పెంచి పోషించిన ఆఫ్ఘన్ ఉగ్రవాదులు చేపట్టిన మారణ హోమం అది. ఈ మారణ హోమంలో మొత్తం 2,996 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 25 వేల మంది సాధారణ పౌరులు క్షతగాత్రులయ్యారు. దీనికి ప్రతీకారంగా బిన్ లాడెన్ను అప్పగించాలని, అమెరికా-నాటో దళాలు ఆఫ్ఘన్పై 20ఏళ్ల పాటు దాడులు కొనసాగించాయి. పెంటగాన్ వెల్లడించిన లెక్క ప్రకారం... 93,527 వైమానిక దాడులు జరిగాయి. 20 వేల మంది ఉగ్రవాదుల్ని హతమార్చారు. 48 వేల మంది అఫ్ఘాన్ పౌరులు మరణించారు. ఈ సైనిక చర్యకు, అమెరికా పున్ణనిర్మాణానికి అమెరికా 2 లక్షల కోట్ల డాలర్లు ఖర్చు చేసింది. ఇవన్నీ బూడిదలో పోసిన పన్నీరే అయ్యాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే... ఆఫ్ఘనిస్తాన్ అప్పుడెలా వుందో.. ఇప్పుడూ అలాగేవుంది. ఇస్రాయిల్- పాలస్తీనా గొడవ... ఇప్పటికీ తెగలేదు. అక్కడ ఎలాంటి అభివృద్ధీలేదు. సద్దాంను హతమార్చిన తర్వాత కూడా ఇరాక్లో ఇప్పటికీ శాంతియుత జీవనం లేదు. సిరియా, ఇరాన్, ఇరాక్ ప్రాంతంలో జరిగిన ఘర్షణల్లో సుమారు 2 లక్షల 75 వేల మంది చనిపోయారు. శాంతిని స్థాపించడానికి వెళ్లిన అమెరికన్ సైనికులతో చేయించిన దారుణాలు, అకృత్యాల ఫలితంగా... ఆ సైనికులే అశాంతికి, ఉద్వేగఘాతానికి, ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి వచ్చింది. సాధారణ ప్రజలుండే నగరాలపై బాంబుదాడులు చేశారు. యుద్ధంతో ఏమాత్రం సంబంధంలేని సామాన్య ప్రజల్ని బలి తీసుకున్నారు. 'తప్పిపోయింది... కనబడటం లేదు/ ఎక్కడుందో శాంతి అనే నా చెల్లి/ తన కోసం వెతకండి' అంటాడు తిలక్. ప్రపంచ శాంతికి భంగం కలిగిన ప్రతిచోటా... సామ్రాజ్యవాదపు ఆధిపత్య కాంక్ష, తన మాటే నెగ్గాలనుకునే దురహంకారం వుంటుంది. అది వున్నచోట అశాంతి నెలకొనక తప్పదు. సోషలిజం పడిపోయిన తర్వాత తామే ప్రభువులమని, తమ ఆధిపత్యమే నెగ్గాలని అనుకోవడం ఈ అశాంతికి మూలం. దీని వెనుక బడా కార్పొరేట్లు.. బడా బహుళజాతి సంస్థల లాభాల దురాశ తిష్టవేసుకొని వున్నాయి. సామ్రాజ్యవాదం సంక్షోభంలో పడినప్పటికీ దానినుంచి బయటకు రావడానికి కూడా యుద్ధాలనే ఎంచుకుంటుంది. మితిమీరిన అణ్వస్త్రాల నిల్వలు, ఆధునిక సాంకేతికతతో యుద్ధోన్మాదం చేయిదాటిపోతోంది. 'మూడో ప్రపంచ యుద్ధం ఎలా జరుగుతుందో తెలియదు కానీ... నాల్గవ ప్రపంచ యుద్ధం మాత్రం రాళ్లతోటి, కర్రలతోటే జరుగుతుంది' అని ఐన్స్టీన్ అన్నాడు. క్రూర మృగాలు సైతం తమ కడుపు నిండిన తర్వాత దాడి చేయవు. కానీ.... సామ్రాజ్యవాదం కడుపు ఎప్పటికీ నిండదు. కనుక సామ్రాజ్యవాదం ప్రపంచశాంతికి ప్రథమ శత్రువు. ఇది పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత రూపం. అందుకే సామ్రాజ్యవాదం వున్నంత కాలం యుద్ధాలు తప్పవు. సోషలిజం బలంగా వున్నంతకాలం వీరికి పక్కలో బల్లెంలా వుంది. సోషలిజం పడిపోయిన తర్వాత అమెరికా ఆగడాలు మితిమీరాయి. ఇప్పుడు చైనా చుట్టూ యుద్ధ కూటములను నిర్మించి, యుద్ధ వాతావరణాన్ని రెచ్చగొడుతోంది అమెరికా. భారతదేశాన్ని కూడా ఈ కూటమిలోకి లాగడానికి ప్రయత్నిస్తోంది. తన లాభాపేక్షకు, ఆధిపత్య కాంక్షకు మనలను కూడా బలి చేయాలని చూస్తోంది. బుద్ధుడు పుట్టిన దేశమనో, గాంధీ పుట్టిన దేశమనో ఎన్ని శాంతి ప్రవచనాలు చెప్పుకున్నా.... అమెరికా కుతంత్రాలనుంచి బయటకు వస్తేనే మనం వల్లించే శాంతి మంత్రాలకు విలువ వుంటుంది. అమెరికా అనబడే ఆ పెద్దపులితో సావాసం చేసినంతకాలం ప్రమాదం తప్పదు. మోడీ దేశాన్ని ఆ దిశగానే నడిపిస్తున్నాడు. ప్రపంచ శాంతి సూచీ- 2021 ప్రకారం మన దేశం 135వ స్థానంలో వుండడం దీనికి ఉదాహరణ. 'ఓ ప్రపంచమా/ ఓ సారిటు చూడు/ శాంతి గంటలు మాకు కావాలి/ నిరాయుధీకరణకై/ నిత్యం మోగిస్తాం' అంటారో కవయిత్రి. యుద్ధ భయం లేని, అణ్వాయుధాలు, రక్తపాతం లేని శాంతియుత ప్రపంచం దిశగా భావితరాన్ని నడిపించాలి. అదే శాంతికాముకులందరి కర్తవ్యం.

## ప్రజలంతా మద్దతుగా నిలవడం వల్లే ఇంతటి అపూర్వ విజయం సాధ్యమైంది: మంత్రి కొడాలి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 20: జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని సోమవారం రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం తదితరులు కూడా సీఎం జగన్ కు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలంతా మద్దతుగా నిలవడం వల్లే ఇంతటి అపూర్వ విజయం సాధ్యమైందన్నారు. 98 శాతం జడ్పీటీసీ, 86 శాతం ఎంపీటీసీ స్థానాలను వైసీపీ గెల్చుకుందన్నారు. గత రెండున్నరేళ్ళలో 95 శాతానికి పైగా ఎన్నికల హామీలను సీఎం జగన్మోహనరెడ్డి అమలు చేశారన్నారు. ఒకవైపు కోవిడ్ కష్టాలు కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కొనసాగించిందని చెప్పారు. మరోవైపు ప్రతిపక్షాలు అనేక ఇబ్బందులు, అవరోధాలను కల్పించాయని, వాటన్నింటినీ సీఎం జగన్మోహనరెడ్డి సమర్థవంతంగా అధిగమించారని తెలిపారు. పరిషత్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డికి అభినందనలు తెలిపామని, ప్రజల కోసం మరింత బాధ్యతగా పనిచేస్తామని మంత్రి కొడాలి నాని చెప్పారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆమంచి



చీరాల(ఒంగోలు)సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: : పేరాలలో మల్లెల శ్రీనివాసరావు కుమారుని వివాహ మహోత్సవంకు, చీరాల నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ హాజరైయ్యారు. పేరాలలోని వరుని స్వగృహమునందు, జరిగిన వివాహ వేడుకలో పాల్గొని, పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి,నూతన వధూవరులను ఆమంచి ఆశీర్వదించారు. ఈకార్యక్రమములో ఆమంచితోపాటు కౌన్సిలర్ సల్లూరి సత్యానందం, యాతం జ్యోతి , మాజీ కౌన్సిలర్ గుద్దంటి సత్యనారాయణ, గలభా బాబు, గొర్రెముచ్చు రాంబాబు, యాతం మేరీబాబు, నవ్య కేబుల్ బుజ్జి, కంకట శివ ప్రసాద్, షేక్ షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆ పదమూడు కుటుంబాల మాటేమిటి..?

**వారిని ఆదుకోవాలని మాజీ కౌన్సిలర్ విజ్ఞప్తి**



చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: : ప్రకాశం జిల్లా చీరాల మండలం ఈపురుపాలెం గ్రామం కరకట్టపై నివాసం ఉంటున్న 13 కుటుంబాలను అక్కడి నుండి వేరే ప్రాంతానికి తరలించారన్నారు.ఆ కరకట్టపై సచివాలయం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారన్నారు.ఆ 13 కుటుంబాలకు, వూరిలో ఎవరూ అద్దెకు ఇళ్లు ఇవ్వడంలేదని, ఆవేదన వ్యక్తం చేస్తూ వివరించారు.అవకాశం ఉంటే యుద్ధప్రాతిపదికన వారికి ప్రభుత్వస్థలం లో నివేశన స్థలాలు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత చేసిన సిఫారసు పత్రాన్ని తహసీల్దార్ కు అందజేసి ఆ పదమూడు కుటుంబాల వారికి చేయూత ను అందించాలని విజ్ఞప్తి చేశారువారికి ఇళ్లు వచ్చేవరకు అక్కడే వుంటారు.ఎప్పుడు ఖాళీ చేసి వెళ్లమన్నా వెళతారని వారికి అవకాశం ఇచ్చి, సహాయపడాలని కోరుతూ,వైసీపీ నాయకులు మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు తహశిల్దార్ మొహమ్మద్ హుస్సేన్ కి వినతిపత్రాన్ని సమర్పించారు.

## విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

**కొండపల్లి క్రాంతి స్కూల్ నందు ఎస్ఎఫ్ఐ బంద్ పోస్టర్ ఆవిష్కరణ**

**విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి - ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు**




ఇబ్రహీంపట్నం,ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక కొండపల్లి క్రాంతి స్కూల్ నందు బంద్ పోస్టర్ ను స్కూల్ ప్రిన్సిపాల్ మురళి ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సోమేశ్వరరావు నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 27 న జరుగుతున్న భారత్ బంద్ కు అన్ని విద్యాసంస్థలు యాజమాన్యాలు బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని వారు కోరారు. నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని మొత్తం నిర్వీర్యం చేయడం జరుగుతుందని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి.రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి. ప్రభుత్వ రంగ సంస్థలు బి.ఎస్.ఎన్.ఎల్, రైల్వే, ఎల్ ఐ సి వంటి సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. ఎయిడెడ్ విద్యాసంస్థలు ప్రవేటికరణ ఆపాలి. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని, కార్పొరేట్ విద్యాసంస్థలులో ఫీజులు నియంత్రించాలని, ప్రభుత్వ విద్యాసంస్థలులో కనీస సదుపాయాలు కల్పించాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, పోస్టులు భర్తీ చేయాలి, పెండింగ్ లో ఉన్నా ఫీజుబకాయిలు వెంటనే విడుదల చేయాలి. అర్హులైన విద్యార్థులు అందరికీ జగనన్న విద్యా దీవేన, వసతి దీవేన, అమ్మఒడి పథకాలు వర్తింపజేయాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తామన్న రెండు కోట్లు ఉద్యోగాలు హామీని వెంటనే నెరవేర్చాలని, మధ్యాహ్నం భోజన పథకంలో సన్న బియ్యం సరఫరా చేయాలి. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి. సంక్షేమ హాస్టల్ విద్యార్థులుకు పెండింగ్ లో ఉన్న కాస్మొటిక్స్ చార్జీలు విడుదల చేయాలి. కళాశాల హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించాలి. బాలయోగి గురుకుల, ఆశ్రమ పాఠశాలలు, కె.జి.బి.వి పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి. జి.ఓ నెంబర్ 77 ను రద్దు చేయాలి. పెండింగ్ లో ఉన్న యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, షూ, బెల్ట్, సాక్స్ లు, డిక్షనరీలు వెంటనే ఇవ్వాలి. మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, నియోజకవర్గ స్థాయిలోను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్స్ పరిష్కారానికై సెప్టెంబర్ 27 తేదీన జరిగే భారత్ బంద్ లో విద్యాసంస్థలు యాజమాన్యాలు కూడా సంపూర్ణ మద్దతు తెలియజేయాలని ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు సి. హెచ్. వెంకటేశ్వరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి: తెదేపా నేత కొవ్వలి రామ్మోహన్ నాయుడు



నరసాపురం, సెప్టెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : భారతీయ సంస్కృతిలో అన్నదానం ఎంతో పవిత్రమైనదని ఎన్ఆర్ఐ, తెలుగుదేశం పార్టీనేత కొవ్వలి రామ్మోహన్ నాయుడు అన్నారు. సోమవారం నరసాపురం చినకనకదుర్గమ్మ (చిట్టితల్లి) ఆలయం వద్ద కొవ్వలి రామ్మోహన్ నాయుడు మాతృమూర్తి కృష్ణవేణి 4 వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఎంతోమంది ఆర్థిక ఇబ్బందులతో సరైన ఆహారం లేక ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి వారికి ఇటువంటి అన్నదాన కార్యక్రమాలు బాగా దోహదపడతాయన్నారు. ఆలయం వద్ద ప్రతి శుక్రవారంతో పాటు పుట్టినరోజు, పెళ్లిరోజు, వర్ధంతి సందర్భంగా అన్నదానానికి సహకరిస్తున్న దాతలు అభినందనీయులన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో మేడిది రాము, భూపతి నరేష్, రాట్నాల రామారావు, భూపతి మంగయ్య నాయుడు, సందక సురేష్, మల్లాడి మూర్తి, చినమిల్లి శేషారావు (చిన్నా), సంకు భాస్కర నాయుడు, భోగిరెడ్డి ముత్యం, మరపట్ల ప్రకాష్, అడ్డగళ్ల సీతయ్య, నారిన నాగేందర్, శిరిగినీడి రమేష్, గునిశెట్టి రామకృష్ణ, తిక్కా బాబు, జక్కం కాశీ, జానుపాముల నానాజీ, మిరియాల వెంకటేశ్వరరావు, గణేష్, చంద్ర శేఖర్, మచ్చేట్టి శివాజీ, పొన్నమండ మురళి, గుగ్గిలపు బుజ్జిబాబు, ఆలయ నిర్వాహకులు బొడ్డు శ్రీనివాస్, కృష్ణ భగవాన్, గొర్రెల అప్పలనాయుడు, నల్లా రాము తదితరులు పాల్గొన్నారు.



## నితిన్ లవ్ స్టోరీలు పక్కన పట్టేసినట్టేనా?



టాలీవుడ్లోని హ్యాండ్సమ్ హీరోల్లో నితిన్ ఒకరిగా కనిపిస్తాడు. నితిన్ టీనేజ్ లోనే హీరోగా ఎంట్రీ ఇచ్చేశాడు. ప్రేమకథలతోనే ఆయన ప్రయాణం మొదలైంది. 'జయం' సినిమా చూసిన వాళ్లంతా తెలుగు తెరకి మంచి లవర్ బాయ్ దొరికాడని అనుకున్నారు. చక్కని కనుముక్కుతీరుతో కుర్రాడు కుదురుగా కనిపించడంతో వరుసగా ప్రేమకథలే వచ్చిపడ్డాయి. అవే యూత్ లో ఆయనకి ఎక్కువ క్రేజ్ ను తెచ్చిపెట్టాయి. అందగాడు కావడంతో అమ్మాయిల్లో ఫాలోయింగ్ కూడా బాగా ఉండేది. నితిన్ కి కూడా వరుస పరాజయాలు తప్పలేదు. ఆ సమయంలో ఆయనను ఆదుకున్నవి కూడా ప్రేమకథలే. 'గుండెజారి గల్లంతయ్యిందే' .. 'ఇష్క్' వంటి ప్రేమకథలు మళ్లీ కొత్త ఉత్సాహంతో ఆయన కెరియర్ ను ముందుకు పరుగులు తీయించాయి. నితిన్ తరువాత ఇండస్ట్రీకి చాలామంది కుర్రహీరోలు వచ్చారు. వాళ్ల పోటీని తట్టుకుని నితిన్ నిలబడటానికి కారణం కూడా ఆయన చేస్తూ వచ్చిన ప్రేమకథలే. నితిన్ ను చూస్తే ఇంకా ప్రేమకథలే చేస్తున్నాడని అనిపించదు. అందుకు కారణం ఆయన ఇంకా లేతగా .. కొత్తగా ఇండస్ట్రీకి వచ్చిన కుర్రాడిలా అనిపించడమే. అయితే నితిన్ మాత్రం ఇకపై లవ్ స్టోరీస్ చేయనని చెప్పి ఈ మధ్య ఒక స్టేజ్ పై చెప్పాడు. "సీనియర్ హీరోలే రొమాంటిక్ పాత్రలు చేయడానికి ఉత్సాహపడుతుంటే ఈ అబ్బాయేంటి ఇంతమాట అనేశాడు" అని అంతా అనుకున్నారు. ఏదో ఫ్లోలో అనేసి ఉంటాడని చెప్పుకున్నారు. కానీ చూస్తుంటే నితిన్ నిజంగానే పేమకథలను పక్కన పెట్టేసినట్టుగా అనిపిస్తోంది .. కనిపిస్తోంది. ఇప్పుడు ఆయన సెట్ చేసుకుంటూ వెళు తున్న ప్రాజెక్టులను చూస్తుంటే ఈ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం బలంగానే కనిపిస్తోంది. నితిన్ తాజా చిత్రంగా 'మాచర్ల నియోజక వర్గం' సినిమా రూపొందుతోంది. ఇది పూర్తిగా యాక్షన్ సినిమా. రాజకీయాల నేపథ్యంలో నడిచే మాస యాక్షన్ మూవీ. ఫస్టు పోస్టర్ తోనే ఈ విషయం అర్థమైపోయింది. ఇక తరువాత నితిన్ .. వక్కంతం వంశీ దర్శకత్వంలో ఒక సినిమా చేయనున్నాడు. అది కూడా యాక్షన్ పాళ్లు ఎక్కువున్న సినిమానే. ఆయన హోల్డ్ లో పెట్టిన 'పవర్ పేట' కూడా మాస్ అంశాలు పుష్కలంగా ఉన్న యాక్షన్ సినిమానే. నితిన్ ఇప్పటికీ చాక్లెట్ బాయ్ లనే కనిపిస్తూ ఉంటాడు గనుక అడపా దడపా యాక్షన్ సినిమాల వైపు వెళ్లినా .. కొంతకాలం పాటు లవ్ స్టోరీస్ చేస్తేనే బాగుంటుందనే అభిప్రాయాన్ని అభిమానులు వ్యక్తం చేస్తున్నారు.

## క్యూట్ హీరోయిన్ వెంటపడుతున్న నిర్మాత వారసుడు!

టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజు కుటుంబం నుంచి ఒక హీరో ఇప్పుడు పరిశ్రమలో ప్రవేశిస్తుండడం హాట్ టాపిక్ గా మారింది. అతడి పేరు ఆశిష్. దిల్ రాజు సోదరుడు శిరీష్ తనయుడు. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ రౌడీ బాయ్స్ లో అతడు నటిస్తున్నాడు. ఇంతకుముందు ఫస్ట్ లుక్ విడుదలైంది. ఈ పోస్టర్ లో ఆశిష్ హీరోయిక్ లుక్ ఆకట్టుకుంటోంది. మంచి ఆకర్షణీయమైన రూపంతో ఆకట్టుకున్నాడు. తన ఏజ్ కి తగ్గట్టే రౌడీ బాయ్స్ ఒక అందమైన కాలేజ్ బ్యాక్ డ్రాప్ లవ్ స్టోరీ ని ఎంపిక చేసుకుని అతడు బరిలోకి దిగుతున్నాడు. విద్యార్థుల నడుమ వివాదాలు పోరాటాలతో ట్రెండీగా సాగే ప్రేమకథా చిత్రమిదని తెలుస్తోంది. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తోంది. శ్రీ హర్ష కనుగంటి దర్శకత్వం వహిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారు. టాప్ కెమెరామెన్ మది సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రౌడీ బాయ్స్ ని దిల్ రాజు- శిరీష్ సంయుక్తంగా నిర్మించారు. అక్టోబర్ లో మూవీని విడుదల చేస్తారు. ఈ చిత్రానికి దిల్ రాజు స్క్రిప్ట్ సహా అన్ని పనులు చూసుకోవడంతో ఆశిష్ రెడ్డి లాంచింగ్ ఎలాంటి ఢోకా లేదని...సక్సెస్ కి దగ్గరగానే ఉన్నాడన్న టాక్ వినిపిస్తోంది. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ కి.. తొలి లిరికల్ సాంగ్ కి శ్రోతల నుంచి మంచి రెస్పాన్స్ కూడా వచ్చింది. తాజాగా ఈ సినిమా టీజర్ ని సెప్టెంబర్ 20 రాత్రి 7 గంటలకు లాంచ్ చేస్తున్నట్లు వెల్లడించారు. టీజర్ కి సంబంధించిన పోస్టర్ లో అశిష్ రెడ్డి...అనుపమ పరమేశ్వరన్ ని ఫాలో అవుతున్నట్లు చూపించారు. దీన్ని బట్టి యూత్ ఫుల్ లవ్ స్టోరీ ఇదని క్లారిటీ వచ్చేసింది. ఇప్పటికే క్రేజీ టైటిల్ తో యూత్ లో మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. తాజా పోస్టర్ తో ఆ అంచనాలు పెరిగాయి. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. మది సినిమాటోగ్రఫీ అందిచగా... మధు ఎడిటింగ్ పనులు చూస్తున్నారు. అశీష్ డెబ్యూ మూవీ కాబట్టి థియేటర్ రిలీజ్ కే ఛాన్సెస్ ఎక్కువగా ఉన్నాయి.

## భలే కో-ఇన్సిడెంట్.. అక్కడకు చెర్రీ.. ఇక్కడకు మెగాస్టార్



కావాలనే జరిగిందని చెప్పటం లేదు కానీ.. అనూహ్యంగా రెండు రోజుల్లో ఒకటి తర్వాత ఒకటిగా చోటు చేసుకున్న ఈ రెండు సంఘటనలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయని చెప్పాలి. శేఖర కమ్ముల దర్శకత్వంలో నాగచైతన్య నటించిన లవ్ స్టోరీ మూవీ ప్రీరిలీజ్ ఫంక్షన్ ఆదివారం ఘనంగా జరగటం తెలిసిందే. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి.. బాలీవుడ్ మిస్టర్ ఫర్ ఫెక్ట్ అమీర్ ఖాన్ విశిష్ట అతిథులుగా హాజరు కావటం తెలిసిందే. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. దీనికి ఒక రోజు ముందుగా.. నాగార్జున నేతృత్వంలో నడిచే బిగ్ బాస్ సీజన్ 5కు రావటం తెలిసిందే. అయితే.. హాట్ స్టార్ బ్రాండ్ అంబాసిడర్ హెూదాలో ఆయన హాజరు కావటం.. అదే విషయాన్ని రివీల్ చేయటం తెలిసిందే. నాగ్ నిర్వహించే కార్యక్రమానికి చెర్రీ హాజరు కావటం ద్వారా ఆసక్తికర కాంబినేషన్ కు అవకాశం చోటు చేసుకుంది. ఇదిలా ఉంటే.. ఆదివారం జరిగిన లవ్ స్టోరీ ప్రీరిలీజ్ ఫంక్షన్ కూడా నాగ్ కుమారుడు నాగచైతన్యకు సంబంధించిన పెద్ద ప్రోగ్రాం. దీనికి కూడా మెగా ఫ్యామిలీ నుంచి ఏకంగా మెగాస్టార్ హాజరు కావటం విశేషం. ఆసక్తికరమైన విషయం ఏమంటే.. ఈ కార్యక్రమానికి నాగార్జున మాత్రం రాకపోవటం ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకిలా? అన్నది బయటకు రాలేదు కానీ.. రెండు రోజుల వ్యవధిలో నాగ్ నిర్వహించే బిగ్ బాస్ కు మెగా వారసుడు చెర్రీ హాజరైతే.. నాగ్ కుమారుడు చైతూ ప్రోగ్రాంకు మెగాస్టార్ స్వయంగా వెళ్లటం.. చూసినప్పుడు వాటే కో-ఇన్సిడెంట్ అనుకోకుండా ఉండలేం.

## వెంకీని లైన్లో పెట్టే ప్రయత్నంలో 'జాతిరత్నాలు' డైరెక్టర్!



ఇప్పుడున్న యంగ్ డైరెక్టర్లలో కామెడీని పట్టుగా నడిపించడంలో అనిల్ రావిపూడి ముందు వరుసలో కనిపిస్తాడు. 'జాతిరత్నాలు' సినిమా చూసిన తరువాత కామెడీ పల్స్ తెలిసిన మరో యంగ్ డైరెక్టర్ వచ్చేశాడని అంతా చెప్పుకున్నారు. నిజానికి నవరసాలలో కామెడీనే కష్టమైనది. కామెడీతో అవతలవారిని మెప్పించడం చాలా కష్టం. నవ్వించడమంటే ఏడిపించడమంత ఈజీ కాదని అందుకనే అంటూ ఉంటారు. అలాంటి కామెడీని తనదైన శైలిలో అనుదీప్ నడిపించాడు. అనుదీప్ దర్శకుడిగా తొలి ప్రయత్నంలోనే కామెడీ కంటెంట్ ను ఎంచుకోవడం సాహసమేనని చెప్పాలి. చాలా తక్కువ బడ్జెట్ లోనే ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టిన సినిమాను చేసిన దర్శకుడిగా ఆయనకి మంచి మార్కులు పడ్డాయి. ఈ ఏడాదిలోనే అత్యధిక వసూళ్లను సాధించిన సినిమాగా ఇది ఒక రికార్డును నమోదు చేసింది. దాంతో ఈ కుర్ర దర్శకుడితో సినిమాలు చేయడానికి నిర్మాతలు .. హీరోలు ఉత్సాహాన్ని చూపుతున్నారు. ఇక కామెడీని ఎక్కువగా ఇష్టపడే ప్రేక్షకులు కూడా అనుదీప్ నెక్స్ట్ మూవీ ఎవరితో ఉండనుందనే విషయంపై ఆసక్తిని చూపుతున్నారు. ఈ నేపథ్యంలోనే తమిళ హీరో శివకార్తికేయన్ తో ఒక ప్రాజెక్ట్ సెట్ అవుతున్నట్టుగా వార్తలు వచ్చాయి. తమిళ .. తెలుగు భాషల్లో ఈ సినిమా రూపొందనున్నట్టుగా ఒక ప్రచారం జరిగింది. కానీ అది కేవలం ఒక రూమర్ మాత్రమేనని తేలింది. ఇక ఇప్పుడు మాత్రం ఆయన వెంకటేశ్ తో ఒక సినిమా చేసే అవకాశం ఉందనే టాక్ తాజాగా తెరపైకి వచ్చింది. ఆల్రెడీ వెంకటేశ్ కి అనుదీప్ కథను వినిపించడం పూర్తయిందనీ మార్పులు .. చేర్పుల పరంగా చర్చలు జరుగుతున్నాయని అంటున్నారు. అనుదీప్ కి తన బలం .. బలగం కామెడీనే అనే విషయం అర్థమైపోయింది. అందువలన ఈ సారి కూడా ఆయన కామెడీ కథనే సిద్ధం చేసుకున్నాడట. ఈ కథకి వెంకటేశ్ అయితే కరెక్టుగా సెట్ అవుతాడని భావించిన అనుదీప్ ఆయనను సంప్రదించడం జరిగిందట. కామెడీ చేయడం వెంకటేశ్ కి కొట్టిన పిండి. గతంలో ఈ విషయాన్ని చాలా సినిమాలు నిరూపించాయి. అలాంటి వెంకటేశ్ ను కనుక అనుదీప్ ఒప్పించగలిగితే ఈ ప్రాజెక్టు సెట్స్ పైకి వెళ్లడానికి ఎక్కువ సమయం పట్టదు. మరి అనుదీప్ ను ఎంతగానో అభిమానించే నాగ్ అశ్విన్ నిర్మాతగా ఉంటాడో .. వేరే నిర్మాతలు ఎంట్రీ ఇస్తారో చూడాలి.

## నైట్ పార్టీలో జాన్వీతో ఆ అందగాడు ఎవరు?



అతిలోక సుందరని శ్రీదేవి నటవారసురాలిగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది జాన్వీ కపూర్. తల్లి శ్రీదేవి తరహాలోనే జాన్వీ నాటీగా అల్లరితో ఆకట్టుకుంటోంది. వెండితెరపై శ్రీదేవి తనదైన మార్కు నటనతో పాత్రలతో అల్లరి చేస్తే జాన్వీ మాత్రం నైట్ పార్టీలతో పబ్బుల్లో ఎంజాయ్ చేస్తూ హంగామా చేస్తోంది. కరణ్ జోహార్ నిర్మించిన ధడక్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చినా అనతి కాలంలోనే తనదైన మార్కుని చాటుకుంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నెట్ ఫ్లిక్స్ కోసం ఘోస్ట్ స్టోరీస్ కార్గిల్ వీరనారి స్ఫూర్తిదాయకమైన కథతో రూపొందిన గుంజన్ సక్సేనా.. హారర్ కామెడీ నేపథ్యంలో రూపొందిన రూహీ వంటి చిత్రాలతో నటిగా మంచి మార్కులు తెచ్చుకుంది. అయితే శ్రీదేవి చరిష్మాని మాత్రం సొంతం చేసుకోలేకపోతోంది. ఆ స్థాయిలో ఆకట్టుకునే ప్రయత్నం చేయలేకపోతోంది. ఇదిలా వుంటే నిత్యం హాట్ హాట్ ఫొటో షూట్ లతో ఇన్ స్టాని హీటెక్కించే జాన్వీ తాజాగా తన సోదరి ఖుషీ కపూర్ తో కలిసి ఓ బర్త్ డే పార్టీలో హల్ చల్ చేసింది. తనదైన చిలిపి చేష్టలతో అల్లరి అల్లరి చేస్తూ ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. జాన్వీతో పాటు ఈ ఈ పార్టీలో ఖుషీ కపూర్ కూడా పాల్గొంది. పాండమిక్ కి ముందు యాక్టింగ్ కోర్స్ కోసం న్యూయర్క్ వెళ్లిన ఖుషీ త్వరలోనే హీరోయిన్ గా ఎంట్రీ రెడీ అవుతోంది. అక్క జాన్వీతో కలిసి బర్త్ డే పార్టీలో ఖుషీ కూడా హల్చల్ చేసింది. అందాల విందు చేస్తూ ఖుషీ కూడా తాను మాత్రం ఏం తక్కువ కాదని నిరూపించింది. ఇక్కడే ట్విస్ట్.. ఈ ఇద్దరితో కలిసి ఓ యువకుడు అల్లరి చేయడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. జాన్వీని అల్లుకుని సదరు యువకుడు రొమాన్స్ చేయడం గమనార్హం. ఇంతకీ అంత ఇదిగా ఒడిలో కూచుని అతడితో చిలౌట్ అవుతోంది జాన్వీ. ఇంతకీ ఎవరా కుర్రాడు? అంటూ ఆరాలు మొదలయ్యాయి. అయితే హై ప్రొఫైల్స్ లో స్నేహాలు ఏమిటో అర్థం చేసుకోవడం అంత సులువేమీ కాదు. స్నేహితులతో గాళ్స్ సాన్నిహిత్యం ఇక్కడ చాలా కామన్..!

## 'లీడర్' డైలాగ్ నుంచి 'లవ్ స్టోరీ' పుట్టింది: శేఖర్ కమ్ముల



టాలీవుడ్ దర్శకులలో శేఖర్ కమ్ముల స్థానం ప్రత్యేకం. కథాకథనాలపై ఆయనకి మంచి పట్టు ఉంది .. సంగీతంపై మంచి అవగాహన ఉంది. పాత్రలను ఆయన తెరపై ఆవిష్కరించే తీరు సహజంగా ఉంటుంది. ఈ కారణంగానే ఆయన సినిమాలు అన్నివర్గాల ప్రేక్షకులకు వెంటనే కనెక్ట్ అవుతుంటాయి. ఆయన తాజా చిత్రమైన 'లవ్ స్టోరీ' సినిమా ఈ నెల 24వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో శేఖర్ కమ్ముల మాట్లాడుతూ ఈ సినిమా విశేషాలను పంచుకున్నారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి చిరంజీవిగారు రావడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. ఆయన చెప్పిన మాటలు మాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చాయి. ఈ సినిమా టీమ్ అంతా కూడా ఆయనకి కృతజ్ఞతలు తెలుపుకుంటోంది. ఇక అసలు ఈ ఫంక్షన్ కి ఆమిర్ ఖాన్ వస్తారని నేను ఊహించలేదు. ఒక ఇంటర్నేషనల్ స్టార్ రావడం చాలా ఆనందంగా ఉంది. ఆమిర్ ఖాన్ గారు చేసిన సినిమాలు .. నేను చేసిన సినిమాలు చూస్తూ వెళితే మా సినిమాల మధ్య ఎక్కడో తెలియని ఒక కనెక్షన్ ఉందనిపించింది. ఆమిర్ ఖాన్ చేసిన 'సత్యమేవ జయతే' చూసినప్పుడు ఆయనలా ఈ సొసైటీ గురించి ఎవరూ ఆలోచించలేరని అనిపించింది. నేను ఫిల్మ్ స్కూల్ నుంచి వచ్చాను .. నా సినిమాల ద్వారా మంచి చెప్పడానికి నా వంతు ప్రయత్నం చేస్తున్నాను. 'లీడర్' సినిమాలో నేను ఒక డైలాగ్ రాశాను .. అరవై ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇంకా 'కుల వివక్ష' ఉందని. ఆ డైలాగ్ నుంచి పుట్టిన కథనే 'లవ్ స్టోరీ'. ఈ సినిమా షూటింగు సమయంలో కరోనా ఫస్టు వేవ్ .. రిలీజ్ చేయాలనుకున్నప్పుడు సెకండ్ వేవ్ వచ్చాయి. అయినా టీమ్ అంతా కూడా ఎంతో అంకితభావంతో వర్క్ చేస్తూ వెళ్లింది. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఈ సినిమాను థియేటర్లలోనే రిలీజ్ చేయాలనే నిర్ణయంతో ఉన్న నిర్మాతలకు కృతజ్ఞతలు. ఈ సినిమాను థియేటర్లలో చూడండి .. మీ అందరికీ తప్పకుండా నచ్చుతుంది" అని చెప్పుకొచ్చారు. ఇక సాయిపల్లవి మాట్లాడుతూ .. "నాకు చిరంజీవిగారి డాన్సులంటే ఎంతో ఇష్టం .. అలాంటిది ఆయన నా డాన్సును మెచ్చుకోవడం ఎంతో ఆనందంగా అనిపిస్తోంది. ఆమిర్ ఖాన్ గారు వస్తారని నేను ఎంతమాత్రం అనుకోలేదు. నా కళ్లను నేను నమ్మలేకపోతున్నాను. శేఖర్ కమ్ములగారు ఈ పాత్రను నేను చేయగలనని అనుకోవడమే గొప్ప విషయం. ఆయనతో నాకు ఇది రెండో సినిమా .. ఈ టీమ్ తో మరో సినిమా చేయాలనుంది. నాగచైతన్య వండర్ఫుల్ కో స్టార్ .. ఆయనతో కలిసి నటించడం ఎంతో సంతోషాన్ని కలిగించింది. ఈ సినిమాలోనూ ఒక సందేశం ఉంది .. అమ్మాయిలంతా తమని తాము ప్రశ్నించుకుంటూ ఇంటికి వెళతారు'' అంటూ చెప్పుకొచ్చింది.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com